## కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుంది





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## వడ్డేపల్లిలో వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ 10వ శాఖ ప్రారంభం..





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 71 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 11 మార్చి 2025




- అందుకే కేంద్రం సాయం కోరుతున్నాం
- మోడీ ఇచ్చిన హామీ మేరకు నిధులు అడుగుతన్నం
- 39సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ వెళతాం
- అవసరమైతే ఢిల్లీలో ధర్నాకైనా వెనకాడం
- మూసీకి నిధులు తెలస్తే కిషన్‌రెడ్డికి సన్మానం
- మీడియా చిట్‌చట్‌లో సిఎం రేవంత్ వెల్లడి

# ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

**హైదరాబాద్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు దిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో దిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెడతారనే ప్రభుత్వానికి బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించడంలేదని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మనోహర్ లాల్ ఖట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఇచ్చామని మోదీ అన్నారని, అదే ఇవ్వమంటున్నామని రేవంత్ అన్నారు. 'జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోంది..కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడనిధ్వజమెత్తారు. ప్రాజెక్టులు ముందుకెళ్లకుండా అడ్డుకుంటోంది బిజెపి ఎంపిలేనని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తానని రేవంత్ సవాల్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కిషన్ రెడ్డి రాలేదని ఆరోపించారు. తెలంగాణకు కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకుని వచ్చానని, కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు

వివరాలు 2లో

## ప్రధాని మోడీ, ఓం ప్రకాష్ బిర్లాతో
# ఎంపి ఈటల రాజేందర్ భేటీ



**న్యూఢిల్లీ,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):**బిజెపి ముఖ్యనేత, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ ప్రధాని నరేంద్ర మోడీ,లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లాతో భేటీ అయ్యారు. సోమవారం ఢిల్లీలోని కుటుంబసమేతంగా వెళ్లి వారిని కలిశారు. తెలంగాణ బిజెపికి కొత్త అధ్యక్షుడిని నియమిస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈటల రాజేందర్ బిజెపి ముఖ్య నేతలను కలవ డం ప్రాధాన్యత సంతరించు కున్నది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఈటల రాజేందర్ పేరు ఖరారు అ యిందని,అందుకే అధిష్టానం పెద్దల ఆశీర్వాదం తీసుకునేందుకు కుటుంబ సమేతంగా ఢిల్లీకి వెళ్లా రని చర్చించుకుంటున్నారు. కాగా, ఈ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పదవి కోసం ధర్మపురి అర్వింద్, మాధవనేని రఘునందన్ రావుతో పాటు పలు వురు నాయకులు ప్రయత్నం చేయగా.. అధి ష్టానం మాత్రం ఈటలవైపే మొగ్గు చూపిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈటల రాజేందర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఇస్తే బిజి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చినట్లవుతుందని బిజెపి అగ్రనాయకులు భావిస్తున్నట్లు సమాచారం.

## 12 నుంచి అసెంబ్లీ
# సమావేశాలు

☛ తొలిరోజు గవర్నర్ ప్రసంగం ☛ అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



# రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

☛ఆయన వల్లే కోవర్డుల టాపిక్ తెచ్చిన రాహుల్☛గతంలోనే దాసోజుకు ఎమ్మెల్సీ ఇద్దాంమనుకున్నాం.. బీజేపీ అడ్డుకుంది : కేటీఆర్

**హైదరాబాద్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** రేవంత్ రెడ్డికి ఢిల్లీలో పనిపోయిందని.. అక్కడ ఎవరూ రేవంత్‌రెడ్డిని ఖాతరు చేయడం లేదని.. ఆయన గురించి తెలిసినందువల్లే రాహుల్‌గాంధీ కోవర్టుల టాపిక్ తీసుకొచ్చారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్‌ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ



ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్‌ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ

వివరాలు 2లో



## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం

వివరాలు 2లో

# ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

☛సుభాష్‌శర్మకు ఉరిశిక్ష.. మిగిలిన వారికి యావజ్జీవ శిక్ష



**నల్గొండ,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష విధించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయ స్థానానికి తెలిపారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ.. అయితే ఏ2 సుభాష్ శర్మకు నల్గొండ కోర్టు ఉరిశిక్ష విధించింది. ప్రణయ్ హత్యలో సుభాష్ శర్మ కీలకపాత్ర పోషించాడు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ నల్గొం... ...పు

వివరాలు 2లో



## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**యాదగిరిగుట్ట,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాగ శాలలో నిర్వహిస్తున్న మహాపూర్ణాహుతికి హాజరయ్యారు. అదేవిధంగా చక్రతీర్థ స్నానంలో పాల్గొన్నారు. అంతకుముందు కొండపైన వీవీఐపీ అతిథి గృహ వద్దకు

వివరాలు 2లో

# ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల పర్వం

- నేడు నామినేషన్ల పరిశీలన
- 13 వరకు ఉపసంహరణకు గడువు
- ఆ తర్వాత అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించనున్న ఇసి



# ఇందిరమ్మ ఇండ్లకు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** జనవరి మూడవ వారంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపి గౌతమ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జనవరి 26వ తేదీన మోడల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక

వివరాలు 2లో

## ప్రణయ్ హత్యకేసులో బాధితులకు న్యాయం: రంగనాథ్

**హైదరాబాద్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. హత్య జరిగిన సమయంలో జిల్లా ఎస్పీగా పనిచేసిన రంగనాథ్ ఈ తీర్పుపై స్పందించారు. ఈ కేసులో కీలక విషయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఆలస్యం అయినా.. బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని చెప్పడానికి తాజా తీర్పు నిదర్శనం అన్నారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సాక్షులకు ఆయన అభినందలు తెలిపారు. ప్రస్తుతం రంగనాథ్.. హైడ్రా కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసిన 562 గ్రామాల్లో ఎదురైన పరిస్థితులు, మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని ఇప్పటివరకు ఎదురైన సమస్యలను అంచనావేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. అర్హతగల లబ్దిదారులను గుర్తించడంలో పకడ్బందీగా వ్యవహరించాలి.వీలైనంత మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాకూడా అనర్హులని తేలితే వాటిని రద్దుచేస్తామని ప్రకటించారు.ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన సమయంలోనే వారి అర్హతలను నిర్ధారించగలగాలి, దీనివలన సమయంతోపాటు అర్హులకు న్యాయం జరుగుతుంది. అర్హతలేని వారు లబ్దిదారుల జాబితాలో చేరకుండా ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి.అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన వారు ఇండ్లు పొందలేదని ఫిర్యాదులు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి. ఇండ్ల మంజూరులో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిరుపేదలు ఎదురు చూస్తున్నారు. వారి ఆశలకు అనుగుణంగా అధికారులు పనిచేసి అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి పారదర్శకంగా జాబితాను తయారు చేయాలి. ఏదశలోనూ అనర్హులకు మంజూరు చేశామన్న మాటే రాకూడదు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

(మొదటి పేజీ తరువాయి)

చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి బ్యాటరీ వాహనంపై స్వామివారి మాడ వీధుల గుండా స్వయంభు పంచనరసింహస్వామి వారి దర్శించుకునేందుకు ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ ఉత్తర దిశలో ఏర్పాటు చేసిన యాగశాలలకు వెళ్లి పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుంది

### - ఎప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుంది: విజయశాంతి

**హైదరాబాద్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుందని, పనిచేసే వారికి ఎప్పుడో ఒకప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుందని నటి విజయశాంతి అన్నారు. ఒక ఆలోచన.. ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.'నేను గతంలోనూ కాంగ్రెస్‌లో పనిచేశాను. కానీ, ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు. పార్టీ హైకమాండ్ నాకు అవకాశం ఇచ్చినా.. నాకు వద్దు.. నేను ముందు పనిచేస్తా అని అన్నాను. గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చాను. పార్టీ హైకమాండ్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ తెలియదు. ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలనుకుంటుందో అదే ఇస్తుంది. పార్టీలో ఉన్నవారందరూ కాస్త ఓపిక పట్టాలి. పార్టీ నాకు ఎప్పుడు బాధ్యతలు అప్పగిస్తుందో.. అప్పుడే మాట్లాడాలి.. పని చేయాలి అని అనుకున్నాను. అవకాశం కోసం ఎదురు చూశాను. కాంగ్రెస్‌లో ఒక సిస్టమ్ ఉంది. అది మీరకుండా ప్రతిఒక్కరూ పనిచేయాల్సి ఉంటుంది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా పోరాడుతాం' అని అన్నారు.



## ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

(మొదటి పేజీ తరువాయి)

అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. కేసీఆర్ బాధపడుతారని కిషన్‌రెడ్డి రాలేదా? పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమీక్ష పెడితే ఎందుకు రాలేదు? ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాజెక్టులు తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. హైదరాబాద్ అభివృద్ధిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని మేం భావిస్తున్నాం. రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం అని అన్నారు. భారాస హయాంలో పదేళ్లలో ప్రాజెక్టులు కట్టిఉంటే.. ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు. మందకృష్ణ మాదిగ అంటే నాకు గౌరవం ఉంది. పోటీ పరీక్షల ఫలితాలకు.. రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదు. మందకృష్ణ భాజపా నేతలా మాట్లాడితే ఎలా? గతంలో ఎప్పుడో వచ్చిన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గకరణ అంశం వర్తించదు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో నాకు తెలియదు. కేటీఆర్, కిషన్‌రెడ్డి కలిసి తిరుగుతున్నారని నేను చెబుతున్నా' అని సీఎం పేర్కొన్నారు. అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు ఎవరున్నారు.కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది.అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడించారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని.. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని తెలిపారు. పదేండ్లలో అప్పులు, తప్పులు తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. అప్పుల విషయంలో కేసీఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని దుయ్యబట్టారు.కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడుతామన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దుర్మార్గులని మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే తీన్మార్ డాన్సులు చేస్తున్నారని.. పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోష పడుతున్నాయని విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని.. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని అన్నారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఈ తలనొప్పులు ఉండకపోయేదన్నారు. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది ఎవరన్నారు. కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని అన్నారు.

## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్నర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ద ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

వెలువరించింది. ఇప్పటికే జైల్లో ముగ్గురు నిందితులు శిక్ష అనుభవిస్తున్నారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హోంమంత్రి హరెన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా.. పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. గర్భవతిగా ఉన్న భార్య అమృతను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి.. తిరిగి వస్తుండగా.. దుండగులు ప్రణయ్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చారు. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుపారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను మారుతీరావు హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేయగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈరోజు రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించింది. సుభాష్‌శర్మ (ఏ-2), అస్గర్‌అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నా విషయం తెలిసిందే.

## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)



ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హోదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దీంతో రిజర్వ్‌డ్ కేటగిరీలో సీట్లు తగ్గిపోతున్నాయని, ఈ నిబంధనను మార్చాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1వ తేదీన రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్‌ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు. త్వరలో తెలంగాణాలో పది ఉప ఎన్నికలు రాబోతున్నాయని సంచలన ప్రకటన చేశారు. తమకు ఈ మేరకు సమాచారం ఉందన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్ని కలకు దూరంగా ఉన్నామన్నారు. బీజేపీ సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో ఆర్‌ఆర్‌టాక్స్ నడుస్తోందన్న మోడీ ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిమీద మోడీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై తమ పార్టీ పునరాలోచనలో పడిందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల పర్వం

- నేడు నామినేషన్ల పరిశీలన
- 13 వరకు ఉపసంహరణకు గడువు
- ఆ తర్వాత అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించనున్న ఇసి



**హైదరాబాద్,మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఎంఎల్‌ఎ కోటా ఎంఎల్‌సి స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ముగ్గురు అభ్యర్థులు అద్దంకి దయాకర్,శంకర్ నాయక్, విజయశాంతి, సిపిఐ తరపున నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం అసెంబ్లీలో నామినేషన్ వేశారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంఎల్‌ఎలు, సిపిఐ నేతలు హాజరయ్యారు. బిఆర్‌ఎస్ పార్టీ తరపున దాసోజు శ్రవణ్‌కుమార్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు.సోమవారం(మార్చి 10)తో నామినేషన్ల దాఖలు చేసేందుకు గడువు ముగియనుండగా.. ఒక్క రోజు ముందు కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌తో పాటు సిపిఐ పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. దీంతో సోమవారం ఆయా పార్టీల ఎంఎల్‌సి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. రాష్ట్రంలో ఐదు ఎంఎల్‌ఎ కోటా ఎంఎల్‌సి స్థానాలకు ఈ నెల 20న ఎన్నికలు జరుగనున్నాయి. ఈనెల 29తో ఎంఎల్‌ఎ కోటాలోని 5 ఎంఎల్‌సి స్థానాలు ఖాళీ కానున్న విషయం తెలిసిందే. కాగా, ఐదు స్థానాలకు ఐదు మంది అభ్యర్థులు ఎంఎల్‌ఎల సంతకాలతో నామినేషన్లు దాఖలు చేశారు. ముగ్గురు ఇండిపెండెంట్‌లు ఒక్క ఎంఎల్‌ఎ సంతకం లేకుండా నామినేషన్ వేశారు. మంగళవారం(మార్చి 11) అధికారులు నామినేషన్లను పరిశీలించనున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. ఈ నెల 13న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అభ్యర్థులు అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ వెల్లడించనుంది.

# వడ్డేపల్లిలో వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ 10వ శాఖ ప్రారంభం..





**హనుమకొండ, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** వడ్డేపల్లి ప్రశాంత్ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ 10వ శాఖ సోమవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారు మాట్లాడుతూ వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ బ్యాంకింగ్ రంగంలో అగ్రగామికగా నిలుస్తున్నది. 1994 లో ఆవిర్భవించిన ఈ బ్యాంకు ఇప్పటి వరకు రూ. 400 కోట్లు టర్నోవర్ పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కొండేటి శ్రీధర్ హనుమకొండ జిల్లా డిసిఓ సంజీవరెడ్డి, వరంగల్ జిల్లా డిసిఓ ఎం నీరజ, జగన్మోహన్ రావు బ్యాంకు డైరెక్టర్లు తోట సంపత్, ముందడ వేణుగోపాల్, పాపిరెడ్డి, కూరపాటి చంద్రమౌళి, గౌసుద్దీన్, పవన్, మందా స్వప్న శ్రీనివాస్, హరినాథ్, ఫౌండర్ డైరెక్టర్ ముత్తిలింగం పాలారం కృష్ణమూర్తి బ్యాంకు సీఈవో సత్యనారాయణ రావు, బ్యాంకు సిబ్బంది వ్యాపార ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరుకే మోడల్ హాస్పిటల్

- విధులలో వైద్యుల నిర్లక్ష్యం
- చూసి చూడనట్టు పర్యవేక్షణ అధికారులు




**బయ్యారం, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధులలో ఉండి వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం చేస్తూ సమయ పాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, సోమవారం విధులకు వైద్యులు రాక పోవడంతో వైద్యం అందని ద్రాక్ష లా మారిందని రోగులు,స్థానికులు పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో మండలానికి బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోడల్ హాస్పిటల్ గా 2016–17 సంవత్సరంలో కలెక్టర్ ప్రీతి మీనా అప్పటి డిఎమ్ హెచ్ ఓ శ్రీరాం 18 లక్షల వ్యయంతో నిధులు కేటాయించి,15 పడకల ఆసుపత్రి గా తీర్చిదిద్ది అభివృద్ధి పనులు చేశారు.24 గంటలు పని చేయవలసి ఉన్నా ,ఆసుపత్రిలో ఆధునిక పరికరాలు ఉన్నా, వైద్యులు రాక పోవడంతో సేవలు మాత్రం స్తానిక రోగులకు వైద్యులు అందుబాటులో లేక వెల,వెల బోతుంది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు వైద్య సేవలు అందడం లేదంటూ మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆసుపత్రిలో వైద్యులకు ప్రభుత్వ నివాస గృహాలు ఉన్నా, వాటిలో వైద్యులు లేక , డాక్టర్ ఇంటి నుండి మొక్కుబడి గా విధులకు వస్తూ కాలక్షేపం చేస్తున్నట్లు సమాచారం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోగులు నిత్యం వందల సంఖ్యలో వస్తూ వైద్యుల కోసం, వైద్య సేవల కోసం వేచి చూడాల్సిన పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయని, వైద్యుల నిర్లక్ష్యం నిత్యం కొనసాగుతున్నప్పటికీ ఉన్నతాధికారులకు మండల ప్రజలు అనేకసార్లు విన్నవించినప్పటికీ, జిల్లా అధికారులు పర్య వేక్షన లేక విధుల్లో నిర్లక్ష్యం వహించిన వైద్యుల పై చర్యలు తీసుకోకపోవడంతో వైద్యులు ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో రోగులకు సేవలు అందడం లేదంటూ మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఆరోగ్య కేంద్రంలో నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ఉన్నతాధికారులను కోరుకుంటున్నారు.దీనిపై మహబూబాబాద్ జిల్లా డిఎంహెచ్ఓ మురళీధర్ ను వివరణ కోరగా బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సాగర్ ఉన్నట్లు తెలిపారు. సోమవారం సంబంధిత డాక్టర్ విధుల్లో లేరని ప్రశ్నించగా సమాధానం దాటవేశారు.దీనిపై మహబూబాబాద్ జిల్లా డిప్యూటీ డిఎమ్ హెచ్ ఓ ప్రమీలను వివరణ కోరగా వారు స్పందించలేదు.

# సావిత్రిబాయిపూలేకు ఘన నివాళి



**రామడుగు, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ప్రముఖ వ్యాపారి సామాజిక లేదా ఏం శ్రీనివాస్ కుమార్. భారతదేశంలో మొదటి మహిళా పాఠశాలను ప్రారంభించి బాలికల విద్య అభివృద్ధికి స్త్రీ చైతన్యానికి స్త్రీ హక్కుల కొరకు పోరాడిన మొదటి మహిళా సంఘసంస్కర్తగా సామాజికవేత్త శ్రీనివాస్ కొనియాడారు. భర్త మహాత్మ జ్యోతిరావు పూలే దగ్గర విద్యనభ్యసించి బాలికలకు విద్య ద్వారా చైతన్యం పరచాలని ఉద్దేశంతో బాలికల కొరకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి మొదటి మహిళా టీచర్ గా ఆనాటి భారతీయ పరిస్థితుల దృశ్య అనేక అవమానాలను భరించి బాలికల చైతన్యము విద్యావ్యాప్తి కొరకు అనేక రకాలుగా కృషి చేశారని కొనియాడారు నేడు బాలికలు మహిళలు విద్య సమాజంలో గౌరవాలు గౌరవం దక్కిందంటే దానికి మూల కారణం సావిత్రిబాయి పూలే అని చెప్పారు ఆనాటి సమాజంలోని అసమానతల దృశ లింగ బేధము తారతమ్యాలను ఎదిరించి మహిళల అభ్యున్నతి కోసం పర్మిషన్ శ్రమించి మహిళా జాతి అభ్యున్నతికి దోహదపడిన తొలి తరం మహిళగా ఆమెను అభివర్ణించారు ఈనాటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ కోరారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**హనుమకొండ, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం సందర్శించారు. ఈ పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లను గురించిన వివరాలను స్థానిక అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య వివరాలను, పరీక్షల నిర్వహణకు సంబంధించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పరీక్షా కేంద్రంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

# 24X7ప్రజలకు అందుబాటులో వుంటూ సేవలందిస్తాం

- వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



**హనుమకొండ, మార్చ్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ 24X7 ప్రజలకు అందుబాటు లో వుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రాష్ట్ర ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్‌కు డిసిపిలు,అదనపు డిసిపిలు పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిషనర్‌గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ఝా నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా నూతన పోలీస్ కమిషనర్ పుష్పా గుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతస పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కొసం పనిచేస్తామని, ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకై కృషి చేస్తామని, ప్రస్తుతం పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్ళు అయిన సైబర్ క్రైం, మత్తు పదార్థాల కట్టడితో పాటు మత్తు పదార్థాల వినిగయోగించేవారు, విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరించబడుతుందని, ముఖ్యంగా మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని నూతన పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసిన వారిలో డీసీపీ లు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ చైతన్య, అదనపు డీసీపీ లు రవి, సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది వున్నారు.

# రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో ములుగు జిల్లా క్రీడాకారుల విజయకేతనం

- గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ సాధించి ములుగుకి ప్రత్యేక గుర్తింపు
- క్రీడాకారులకు సన్మానం చేసిన సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు, మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో ములుగు జిల్లా నుంచి క్రీడాకారులు 24 మంది క్రీడాకారులు పాల్గొన్నారు . అందులో కొంతమంది క్రీడాకారులు సైక్లింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభకనబర్చి విజయకేతనం ఎగురవేయటం తో పాటు గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ సాధించి ములుగు జిల్లా కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు.ఈ సందర్భంగా సోమవారం సైక్లింగ్ అసోసియేషన్ అధ్యర్యంలో ములుగు జిల్లా కేంద్రం లో క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులు గా సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ హాజరై క్రీడాకారులకు ఘనంగా సన్మానం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం గా క్రీడాకారులకు సైక్లింగ్ క్రీడల్లో ఉపయోగించే సైకిల్ ను అందించనున్నట్లు బాదం ప్రవీణ్ తెలిపారు.




# డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్‌కు కృతజ్ఞతాభివందనాలు

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి మార్చి 09(పి.సి.డబ్ల్యూ న్యూస్ ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల ఏర్పాటులో భాగంగా 55 స్కూల్స్ కి,11 వేల కోట్ల రూపాయల బడ్జెట్ విడుదల చేయడం హర్షనీయం ఇంతటి ప్రతిష్టాత్మకమైన పాఠశాల మన డోర్నకల్ నియోజ కవర్గం కొరవి మండల లో మొదటి విడత లోనే ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేయడం తొలి విడుత బడ్జెట్ లోనే మన నియోజకవర్గానికి కేటాయించిన స్కూలు ఉండే విధంగా కృషిచేసిన, డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు, డాక్టర్ రామచంద్రనాయక్ కు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధా కర్ రెడ్డి.హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

# జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళ



**మహబూబాబాద్, మార్చి. 10(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా ఉపాధి కార్యాలయ0, మహబూబాబాద్ ఆధ్వర్యంలో వై.యస్.కె ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్,రంగారెడ్డి, హైదరాబాద్ నందు గల ఖాళీలను నింపుటకు అర్హత కల్గిన నిరుద్యోగ,స్త్రీలకు ఇంటర్వ్యూలు నిర్వహించుటకై తేది: 12.03.2025 న జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.రజిత తెలిపారు. 18–28 మధ్య వయసు కలిగి 10వ తరగతి,ఇంటర్,డిగ్రీ(పాస్/ఫెయిల్) విద్యార్హత తో ఆసక్తి గల స్త్రీలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అర్హత ఆసక్తి కల్గిన స్త్రీలు తేది: 12.03.2025 న జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం, రూమ్ నెం. 25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, కురవి రోడ్ , మహబూబాబాద్ అడ్రస్ నందు ఉదయం 10.30 గం.ల నుండి మద్యాహ్నం 2.00 గం.ల వరకు జరుగు జాబ్ మేళాకు అన్ని విద్యార్హతల సర్టిఫికెట్లు / రెజ్యుం తో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు.మరిన్ని వివరాలకు ఫోన్ నెం : 7093514418 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చు.

# సిసి రోడ్లకు నిధుల మంజూరికి సిపిఎం వినతి

### - సానుకూలంగా స్పందించిన సొసైటీ చైర్మన్ దుర్గా ప్రసాద్

**గార్ల, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో సుందరయ్య కాలనీ (ఎస్ సి) కాలనీ లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వంగూరి వెంకటేశ్వర్లు,మల్లెల నాగమణి లు స్దానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ని కోరారు.సిసి రోడ్లు నిర్మాణంకు నిధుల మంజూరీ కోరుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ కి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మరో ఇరవై రోజులలో కొండలమ్మ దేవాలయం లో ఉగాది సందర్భంగా జాతర ఉత్సవాలు జరుగుతాయని, కంకర పోసి అసంపూర్తిగా ఉన్న రోడ్డుపై యుద్ధ ప్రతిపాదికన బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందించిన సోసైటి చైర్మన్ దుర్గా ప్రసాద్ స్దానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సిసి రోడ్లు మంజూరీకి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య, యూత్ నాయకులు వి.పి.ఉపేందర్ తదితరులు ఉన్నారు.





## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణం..

**రామడుగు,మార్చి 10 (పీసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం వెదిర గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్యన వైభవోపేతంగా జరిగింది. 53వ వార్షికోత్సవ అధ్యయన కళ్యాణం ఉత్సవంలో భాగంగా వేద పారాయణం విష్ణు సహస్రనామార్చన చక్రస్నానం అనంతరం కళ్యాణోత్సవం కన్నుల పండుగ కొనసాగింది.. ఈ కళ్యాణోత్సవానికి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ ఊటుకూరి నరేందర్ రెడ్డి ఎస్ వి జె సి కళాశాల ఊట్కూరి మహిపాల్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.. ఈ కల్యాణోత్సవంలో ఎస్ వి జె సి కళాశాల డైరెక్టర్ వంగల సంతోష్ రెడ్డి,వంగల రమణారెడ్డి దంపతులతో పాటు మరికొంతమంది ఉత్సవంలో పాల్గొని పూజలు చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు భక్తులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 27న నిర్వహించే సభ స్థల పరిశీలన చేసిన హరీష్ రావు



**హనుమకొండ, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27న బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభకు స్థల పరిశీలనకు హనుమకొండకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు. పలువురు మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు హరీష్ రావు కు స్వాగతం పలికారు. సభ స్థలాన్ని పరిశీలించిన వారిలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, స్టేషను ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ





**హనుమకొండ, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు శ్రీ అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాసభను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీ కార్వాన్ మార్కండేయ భవనం నుండి మైదిపట్నం మాసబ్ ట్యాంక్ లకిడికపూల్ నాంపల్లి స్టేషన్ మీదుగా సభ ప్రాంగణం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ కు చేరుకోవడం జరిగింది. తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం కార్యవర్గ సభ్యులు అదేవిధంగా కార్వాన్ లంగర్ హౌస్ బండ్లగూడ జాగిర్ ఆసిఫ్ నగర్ విజయనగర్ కాలనీ ఓల్డ్ సిటీ నుండి పెద్ద ఎత్తున యువకులు మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్లో ఏర్పాటు





**గంగాధర, మార్చి 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి రూ. 200 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్ అన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 200 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా సోమవారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి సర్కారు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇందుకు కృషిచేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాసి బుచ్చయ్య,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, వేముల భాస్కర్,తోట సంధ్యా కరుణాకర్ ,బుర్గు గంగన్న, సత్తు కనుకయ్య, వంగళ పరంధాములు, దోర్నాల శ్రీనివాసరెడ్డి,పడ్నాల రాజన్న, గుజ్జుల బాపు రెడ్డి,గరిగంటి కరుణాకర్, పెంచాల చందు, బొడ్డు మహేష్,అట్లా రాజశేఖరరెడ్డి , వేముల అంజి, గంగాధర సుదర్శన్, మ్యాక వినోద్, మంత్రి మహేందర్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి పంపు మోటార్ అందజేసిన దుర్గామాత స్టోన్ క్రషర్ వ్యాపారి వేణుమాధవ్ రెడ్డి



**మహబూబాబాద్,మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సీరోల్ మండలం చిలుక్కోయలపాడు గ్రామపంచాయతీలో ఇటీవల పంపు మోటర్ కాలిపోయిందని, తెలుసుకున్న గ్రామ పెద్దలు,ఇట్టి విషయాన్ని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దుర్గామాత స్టోన్ క్రషర్ వ్యాపారి వేణు మాధవ రెడ్డిని సంప్రదించగా వారు దీనికి అనుకూలంగా స్పందించి సుమారు 55 వేల రూపాయలు విలువగల పంపు మోటరు మరియు దాని సంబంధించిన సామాన్లను ఇప్పించడం జరిగిందిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చిలుక్కోయలపాడు గ్రామం అంటే నా సొంత గ్రామం అని భావించి గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వారికి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అంతా నా ఇష్టం, ఎం జె పి ప్రిన్సిపాల్, సుల్తానాబాద్...

- ఆర్ సి ఓ చర్యలు తీసుకోవాలి: విజయ్ కుమార్ నారమళ్ళ జర్నలిస్ట్.



**సుల్తానాబాద్,మార్చ్10(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో, విద్యాధికారులు, నిద్రమత్తులో ఉన్నట్టున్నారు, గురుకులాల్లో, ఎం జె పి, బి సి వెల్ఫేర్ విద్యాసంస్థల్లో, ప్రిన్సిపాల్ చెప్పిందే వేదం, మాట వినకుంటే, మీకు లీవులు ఇవ్వ, అనుమతులు ఇవ్వను, నా మాట విన్నవారికి, నాకు నచ్చిన వారికి, సెలవులు అనుమతులు, అంటున్న సుల్తానాబాద్ డిగ్రీ కళాశాల ఎం జె పి ప్రిన్సిపాల్ నిర్వాహకం, తోటి మహిళా గురువులని, ఇబ్బంది పెడుతున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని, మహిళా గురువులు కోరుతున్నారు, ఇష్టానుసారంగా ప్రిన్సిపాల్ ప్రవర్తిస్తుందని, తనకి అనుకూలంగా ఉన్నవారు కళాశాలకు ఎప్పుడొచ్చినా పర్వాలేదు, ఎప్పుడు పోయినా పరవాలేదు, తన మాట వినని వారు, సమయానికి వచ్చినా కూడా, వారిపై నిందలు, ఒక సైకో లాగా ప్రిన్సిపాల్ ప్రవర్తిస్తుందని, మహిళా గురువులు ఆరోపిస్తున్నారు, ఈ విద్యాసంస్థల్ని ఆర్ సి ఓ లు, పట్టించుకోవట్లేదు, విషయం తెలుసుకున్న స్థానిక జర్నలిస్ట్ విజయ్ కుమార్ నారమళ్ళ, ఫోన్ చేయగా, స్పందించలేదని, ఎం జె పి ప్రిన్సిపాల్ గా హొదాలో ఉండి, రిపోర్టర్ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం, పలు అనుమానాలకు దారి తీస్తుందని, విజయ్ అన్నారు, ఉన్నత విద్యాధికారులు, సుల్తానాబాద్ లోని ,ఎం జె పి ,బి సి వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ ని, సందర్శించి, సమస్య పరిష్కరించాలని అన్నారు, నిజానికి ఈ విద్యాసంస్థల్లో, టైమింగ్ బుక్ ఉంటుంది, ఆ బుక్ లో మహిళా గురువులు ఎన్ని గంటలకు వచ్చేది, వెళ్ళేది రాయాలని నిబంధన ఉంది, కానీ ప్రిన్సిపల్ కి సన్నిహితులు, ఇవేం ,రాయకుండా, దిక్కున చోటకి వెళ్లండి అని అంటుందని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి, సుల్తానాబాద్ ఎం జె పి ,బి సి వెల్ఫేర్ డిగ్రీ కళాశాల లోని మహిళా గురువుల సమస్యలు పరిష్కరించాలని, అన్నారు

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి

- అధ్యక్షత వహించిన సింగూరు పాండు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మార్చి 10,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కూకట్ పల్లి నియోజకవర్గం,దయారుగుడా అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమం జరిగింది ముందుగా సావిత్రి బాయి తల్లి చిత్రపటానికి పసులది లక్ష్మమ్మ అలాగే అంబేద్కర్ మహనీయునికి ఎడ్ల సురేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించరు అనంతరం కార్యక్రమ నిర్వాహక అధ్యక్షులు సింగూరు పాండు మాట్లాడుతు భారతదేశంలో ఆడబిడ్డల జీవితాలల్లో అక్షరాలతో ఆత్మ గౌరవం నింపిన జ్ఞాన జ్యోతి తల్లి సావిత్రిబాయి పూలే అలాగే మహిళల అభివృద్ధి కోసం జ్యోతిరావు పూలే తో కలిసి ఎన్నో ఉద్యమాలు చేసి మహిళ సాధికారత కోసం నిరంతరం కృషి చేసింది, మహిళలు విద్యావంతులైన నాడే కుటుంబం జ్ఞానం వైపు పయనిస్తది అని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా ఈ మహనీయురాలు చేసిన త్యాగాలను గుర్తించి ఆమె జయంతి వర్ధంతులను అధికారికంగా నిర్వహించలని అలాగే భారతదేశ అత్యున్నతమైన పురస్కారం భారతరత్న అవార్డును ఇచ్చి ఆమెకు తగిన గుర్తింపును ఇవ్వాలని అని అన్నారుకార్యక్రమంలో కర్యానిర్వాహక సభ్యులు బేగారి నర్సింహా, మద్దెల గిరి, పసులది రాములు, కుమారి బాలయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# హామీలు అమలు చేయని చరిత్ర కాంగ్రెస్‌ది!



- ఏడాది పాటు రజితోత్సవ వేడుకలు
- 27వ తేదీన బిఆర్ ఎస్ పార్టీ భారీ సభ
- లక్షల మందితో కని విని ఎరుగని రీతిలో సభ
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు

**హనుమకొండ,మార్చి 10,(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిన, హామీలు అమలు చేయడంలో విఫలమైందని, హామీలు అమలు చేయని చరిత్ర కాంగ్రెస్ దని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సోమవారం హనుమకొండ హరిత హొటల్ లో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతి పక్ష నేత మధుసూదన్ చారి,మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య,మాజీ చీఫ్ వీప్ దాస్యం వినయ్ భాస్కర్,ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి,పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్,శంకర్ నాయక్ లతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరిష్ రావు మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ 25 వ సంవత్సరంలోకి అడుగెడుతున్న సందర్భంగా రజితోత్సవ సభ ను ఘనంగా నిర్వహించేందుకు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారని తెలిపారు. తన సలహా మేరకు సభను నిర్వహించేందుకు గతంలో 15 లక్షల మంది తో మహా గర్జన నిర్వహించిన చరిత్ర బిఆర్ పార్టీ దని,ఉద్యమాల ఖిల్లా వరంగల్ లో అనేక భారీ బహిరంగ సభలు నిర్వహించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏప్రిల్ 27వ తేదీన నిర్వహించే సభకు రెండు చోట్ల చోట్లా స్థలాలను పరిశీలించడం జరిగిందని అన్నారు. 14 ఏళ్ల అవిశ్రాంత పోరాటాన్ని, పదేండ్ల పరిపాలనను నిదర్శనంగా రజోత్సవ సభను ఘనంగా నిర్వహించాలని అన్నారు.సామాజిక,చారిత్రక అవసరాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ఉద్యమం చేపట్టి ప్రత్యేక తెలంగాణ సాధించడం జరిగిందన్నారు.తెలంగాణలో జరుగుతున్న అన్యాయాలకు ప్రశ్నించడమే బిఆర్ పార్టీ లక్ష్యమని,తెలంగాణ కోసం కేసీఆర్ చచ్చుడో,తెలంగాణ వచ్చుడో అని ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రారంభించిన రైతు బంధు పథకం పి. ఏం కిసాన్ గా, మిషన్ భగీరథ పథకాన్ని హార్ధర్ఘోజల్ అని, మిషన్ కాకతీయ లాంటి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలతో అద్భుతమైన ప్రగతిని అందించడం జరిగిందన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, రైతులకు సాగునీరు అందించడం ద్వారా దేశంలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి అని అన్నారు. ఫర్ క్యాపిటల్ యూనికంలో దేశానికి మార్గదర్శిగా నిలిచిందని, టిఆర్ఎస్ ప్రభుత్వ హాయామంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను ఎన్నింటినో అమలు చేశామని అన్నారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఒక్క ఉచిత బస్సు తప్ప, ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదని అన్నారు. రైతులకు రుణమాఫీ కాలేదని ఇచ్చిన హామీలు అమలు చేయని చరిత్ర కాంగ్రెస్ ది అని అన్నారు.11 వేల కోట్ల రూపాయలతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఇచ్చామని, ఇవేగాక కేసిఆర్ కిట్టు, బ్యూటిషన్ కిట్టు సంచార పశువైద్యశాలలతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టామని అన్నారు.రైతుల కోసం రైతు బంధు, భీమా, తదితరులు పథకాలతో పాటు పల్లెలో చెరువు నింపి రైతుల పంటలకు సకాలంలో పంట దిగుమతి అందించేందుకు సహకరించిందన్నారు. ప్రజలంతా కేసిఆర్ ను చూడాలని,తన మాట వినాలని కోరుకుంటున్నారని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ సభ జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.ప్రజలకు పని చేసేది ఎవరో, చెయ్యని వారు ఎవరో, పాలు ఏందో, నీళ్లు ఏందో, గట్టోడు ఎవరో, వట్టోడు ఎవరో ప్రజలకు తెలుసునని వారు గమనిస్తూ ఉన్నారని అన్నారు.తెలంగాణ ప్రజల గొంతుక బి ఆర్ ఎస్ పార్టీ, తెలంగాణలో ప్రసవించిన బిడ్డ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. గోదావరి,కృష్ణ జలాలను ఆంధ్రకు తీసుకు పోతుంటే అధికారంలో ఉన్న,లేకపోయినా తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినటువంటి పార్టీ బి ఆర్ ఎస్ అని,ఖమ్మం నల్లగొండ,మహబూబ్ నగర్ లో పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించింది బిఆర్ ఎస్ అని అన్నారు. రజితోత్సవ సభ కోసం చాలా మంచి ఎక్సైజ్ చేసి ఎన్నో గ్రౌండ్స్ కూడా చూడవలసిన అవసరం ఉందని అన్నారు. మేమందరం కూడా ఇంకా జాగ్రత్తగా పరిశీలించి మరొకసారి కూడా వచ్చి ఫైనల్ చేస్తామని,అసెంబ్లీ అయిపోయిన తర్వాత ఎక్కువ సమయం వరంగల్ లోనే ఉండి,మీడియాతో కూడా ఇంకా డీటెయిల్స్ లో మాట్లాడుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నా పొడవు గురించి మాట్లాడారని, పొడవుగా ఉండడం నాకు దేవుడిచ్చిన వరమని,నేను వారి లాగా విమర్శించవచ్చు కానీ విలువలతో కూడిన రాజకీయ నాయకునిగా ఉన్నానని అన్నారు.నోటికి ఏది వస్తే అది మాట్లాడడం సబబు కాదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలే నరేందర్ రెడ్డి ఓటమికి కారణమయ్యాయని అన్నారు.రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అమ్ముడుపోయే చరిత్ర నీకు ఉంది అని,పాలన మీద దృష్టి పెట్టాలని,మొన్నటి ఎన్నికల్లో బడే బాయికి చోటే బాయ్ ఇచ్చిన గిఫ్ట్ గా అభివర్ణించారు.ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,కార్పొరేటర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టం తేవాలి

● ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదు: గోవిందు నరేష్ మాదిగ

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆద్వర్యంలో ఇందిరా పార్కు వద్ద కొనసాగుతున్న నిరాహార దీక్షలు ● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫిబ్రవరి 12 నుండి జరగబోయే శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా కమిటీ అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ "గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని ఆగస్టు 1 న అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని రూపొందించి ( రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ ఆక్ట్ ,2000) , ఆ చట్టంలో గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు వర్గీకరణ సూత్రం వర్తింపజేసేలా 4 వ నిబంధనను పొందుపరిచారు.దాని వల్ల ఆనాడు మాదిగ నిరుద్యోగులకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. ఇప్పుడు ఆ చట్టాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లో వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టడం సాధ్యం కాదని కొంతమంది చేస్తున్న దుష్ప్రచారం తప్పని అన్నారు .గతంలో చంద్రబాబు చూపెట్టిన నిజాయితీని నేడు రేవంత్ రెడ్డి చూపెట్టితే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు.2004 కు ముందు వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు రాగా సుప్రీం కోర్టు 2004లో వర్గీకరణ రద్దు చేసిందనే కారణంతో ఆ నోటిఫికేషన్లలో వర్గీకరణను వర్తింపజేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని అన్నారు.వర్గీకరణ వ్యతిరేక తీర్పును వేగంగా అమలు చేశారు.వర్గీకరణ అనుకూల తీర్పును అమలు చేయడానికి మాత్రం కొర్రీలు పెడుతున్నారని అన్నారు.అప్పుడు కాంగ్రెసే,ఇప్పుడు కాంగ్రెసే అధికారంలో ఉందని అన్నారు.ఎస్సీ ఉద్యోగాలను మాలలకు దోచిపెట్టడమే కాంగ్రెస్ విధానమని అన్నారు .ఒకవైపు ఎస్సీ వర్గీకరణ చట్టం వస్తుందని చెప్తూనే మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే అని అన్నారు.గ్రూప్ - 1,2,3,HWO, ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.మాలల కోసం మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.మాదిగలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అన్నారు.ప్రస్తుతంరాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు కొనసాగుతున్నాయని ,తరువాత శాంతియుతంగా ధర్నాలు , రాస్తారోకోలు, MRO, కలెక్టర్ కార్యాలయల ముట్టడిలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. పృథ్వీ రాజ్ యాదవ్, తెలంగాణ విఠల్,సయ్యద్ ఇస్మాయిల్ తమ సంఘీభావాన్ని తెలిపారు.

# గర్శకుర్తి మండలాన్ని అడ్డుకున్నది బిఆర్ఎస్ నాయకులే...

● బూరుగుపల్లి మండలం ఏర్పాటు కోసం గర్శకుర్తి మండలం ఏర్పాటు కాకుండా చేసింది మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



**గంగాధర, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఘర్శకుర్తి ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి విస్మరించింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కాదారాజన్న సిరిసిల్లలోని వేములవాడ రూరల్,తంగళ్ళపల్లి, వీర్నపల్లి మండలాల ఏర్పాటుకు రాని సాంకేతిక అడ్డంకులు గర్శకుర్తి మండలం ఏర్పాటుకు ఎందుకు అడ్డ వచ్చాయో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ప్రజలకు వివరించాలి.గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్తశుద్ధితో ఉన్నారు.రాష్ట్రంలో మండలాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం కాగానే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గర్శకుర్తి మండలం ఏర్పడుతుంది టీపీసీసీ మీడియా , కమ్యూనికేషన్ కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ మ్యాక వినోద్గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో విలేకరుల సమావేశం గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు కాకుండా అడ్డుకున్నది నాటి బిఆర్ఎస్ పాలకులే అని టీపీసీసీ మీడియా., కమ్యూనికేషన్ కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ మ్యాక వినోద్ పేర్కొన్నారు. సోమవారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని ప్రజా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2005 లో గర్శకుర్తి కి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, 2019, 2023 ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గర్శకుర్తి ని మండల కేంద్రంగా చేస్తామని హామీ ఇచ్చి మరచిపోయింది నిజం కాదా అని ప్రశ్నించారు. గర్శకుర్తి మండల కేంద్రంగా ఏర్పాటు గ్రామస్తులు రిలే నిరాహార దీక్ష చేస్తే మండల కేంద్రం ఏర్పాటు చేస్తామని వారి చేత దీక్షను విరమింపజేసి న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆ తర్వాత పత్తా లేకుండా పోయాడని విమర్శించారు. కేవలం బూరుగుపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడానికి గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు కాకుండా అడ్డుకున్నది మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రూరల్, తంగళ్ళపల్లి, వీర్నపల్లి మండలాల ఏర్పాటు సందర్భంగా అడ్డురాని సాంకేతిక నిబంధనలు గర్శకుర్తి మండలం ఏర్పాటుకు ఎందుకు వచ్చాయో బిఆర్ఎస్ నాయకులు వివరించాలని డిమాండ్ చేశారు. తమ రాజకీయ అవసరాల కోసం గర్శకుర్తి గ్రామస్తులను మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని దుయ్యబట్టారు. గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చిత్తశుద్ధితో ఉన్నారని, రాష్ట్రంలో మండలాల ప్రక్రియ ప్రారంభం కాగానే గర్శకుర్తి మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తారని తెలిపారు. మాట ఇచ్చి మడప తిప్పని గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై చిల్లర వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోమని గ్రామ గ్రామాన అడ్డుకొని తరిమికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడ్డు మహేష్, గంగాధర సుదర్శన్, రామంచ రాజు, శనిగరపు వెంకటేష్ పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలి

● పీఓడబ్ల్యూ(విముక్తి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ● పి.సునిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్

**సంగారెడ్డి మార్చ్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్)** మార్చి 1 నుండి 30 వరకు రెండు తెలుగు రాష్ట్రాలల్లో ఘనంగా నిర్వహించండనిప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ-విముక్తి) ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కమిటీలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపులో బాగంగా సంగారెడ్డి, బైపాస్ లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం నాయకురాలు పి.సునిత అధ్యక్షతన 2025, మార్చి-10, సోమవారం రోజున జరిగిన కార్యక్రమానికి సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ ముఖ్య అథితిగా పాల్గొని ప్రసంగించారు. మార్చి-8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం అంటేనే? ప్రపంచ శ్రామిక మహిళా ఉద్యమం చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజు అని గుర్తుచేశారు. ఆకశంలో సగం, మానవ జాతిలో సగ బాగమైన మహిళలు అన్నిరకాల అసమానతలు, దోపిడీ, పీడన, అణిచివేత, వివక్షతలను నేటికీ ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 1910 కోపెన్ హెగెన్ లో రెండవ అంతర్జాతీయ శ్రామిక మహిళా సదస్సు జరిగిందని, అందులో ప్రతిపాదించిన మేరకు ప్రతి సంవత్సరం మార్చి-8 ని అంతర్జాతీయ శ్రామిక మహిళా దినంగా జరుపుకోవాలని ఇచ్చిన పిలుపులో బాగంగా నేడు సంగారెడ్డిలో శ్రామిక మహిళా దినోత్సవం జరుపుకుంటున్నదకు విప్లవ జేజేలు తెలియజేశారు.ఇటీవల మధ్య భారతదేశంలో కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోదీ, అమిత్ షాల ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో గత సంవత్సర కాలంగా 200 మందికి పైగా సామాన్య ఆదివాసి మహిళలను, పిల్లలను, యువకులను పొట్టనపెట్టుకుందని, సుమారు 300 మందికి పైగా మావోయిస్టులను కేంద్ర సైనిక బలగాలు ఎన్ కౌంటర్ పేరుతో హతమార్చారని ఆరోపించారు. గిరిజనుల పాదాల క్రింద ఉన్న అటవి భూములలో అపారమైన సంపదలు ఉన్నాయని, వాటిని బడా కార్పొరేట్ శక్తుల దోపిడీకి గురికాకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి కాపాడుకొంటున్న ఆదివాసి గిరిజన ప్రజలను మావోయిస్టులుగా ముద్రవేసి, వారిని అడవి నుండి బలవంతంగా గెంటివేసే కుట్రలో బాగంగానే అంతిమ యుద్ధం పేరుతో జరుపుతున్న సామూహిక అత్యచారాలు, హత్యలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 400 క్యాంపులు, 10 లక్షల సైనిక బలగాలు, డ్రోన్లు, రాకెట్ రాంచర్లు, యుద్ధ విమానాలు, అదునాతనమైన యుద్ధ పరికరాలతో జరుపుతున్న మరణహోమాన్ని, ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని మల్లెపల్లి ప్రబాకర్ డిమాండ్ చేశారు. ఆదివాసి మహిళలపై అత్యాచారాలకు పాల్పడి, ఆతర్వాత ఎన్ కౌంటర్ పేరుతో కాల్చి చంపడాన్ని పీఓడబ్ల్యూ(విముక్తి) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ తీవ్రంగా ఖండించారు. 115 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినాన్ని పురస్కరించుకుని ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా సంఘటితంగా ఆదివాసుల జీవించే హక్కుకై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇదేశంలోని మహిళల కట్టు, బొట్టు ఆచారాలతో పాటు ఆట, పాట, పని, చదువు, ఉద్యోగాల విషయాల్లో చులకన చేయబడుతున్నారని తెలంగాణ రైతు-కూలీ సంఘం రాష్ట్ర కన్వీనర్ నకిరేకంటి చిట్టిబాబు ఆవేదన చెందారు. సామ్రాజ్యవాద విష సంస్కృతిలో బాగంగా మార్కెట్లో సరుకుగా చూసే ప్రపంచ సుందరిమణుల అందాల పోటీలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, ప్రేమ పేరుతో పెట్రోల్, యాసిడ్ దాడులు, దౌర్జన్యాలు, పరువు హత్యలు పెరిగాయాని అన్నారు. స్త్రీ వ్యక్తిగత గోపత్యలను దెబ్బతీసి, బలవంతపు చావులకు గురిచేస్తున్నారని చిట్టిబాబు గుర్తుచేశారు. యావత్ శ్రామిక మహిళాలోకం పురుషాధిక్యత, కుటుంబ హింసకు వ్యతిరేకంగా హక్కుల సాధన, స్త్రీ స్వేచ్ఛ, స్త్రీ పురుష సమానత్వం, సమానవేతనం కోసం పోరాడుతూనే స్త్రీలపై బానిసత్వాన్ని రుద్దే బ్రాహ్మణీయ మనువాద పితృస్వామ్యంపై సంఘటితంగా ఉద్యమించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు.- (ఇఫ్టూ)) జాతీయ కన్వీనర్ షేక్ షావలి కోరారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక, ప్రజావ్యతిరే విధానాల మూలంగా పురుషులతో పాటు స్త్రీలు కూడ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడి, కనీస జీవన ప్రమాణాలకు దూరం అవుతున్న నేపథ్యంలో మౌనాన్ని వీడి, దోపిడీ, పీడన, అణిచివేతకు ఉద్యమించాలని సూచించారు. మణిపూర్, హర్యాన, గుజరాత్, ఢిల్లీ, ఉత్తర, మద్య ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో రాజ్యా అణిచివేతలో బాగంగా మహిళలపై జరుగుతున్న హత్యలు, సామూహిక అత్యాచారాలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళలు వర్గపోరాటాలలో బాగస్వామ్యం కావాలని సభాధ్యక్షురాలు పి.సునీత విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులతో పాటు బలమైన విప్లవ శ్రామిక మహిళా పోరాట నిర్మాణానికై కృషి చేయవలసిందిగా కోరారు. ఈ పై కార్యక్రమంలో సంతోష, లక్ష్మీ, లలిత తదితర పీఓడబ్ల్యూ(విముక్తి) కార్యకర్తలు ప్రసంగించారు.

# కాంగ్రెస్ పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే ప్రభుత్వం

- దేశ చరిత్రలో ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్న మొదటి సీఎం రేవంత్ రెడ్డి
- గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసింది
- కాంగ్రెస్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు
- రెండు మూడేళ్లలో వరంగల్ ప్రజలకు మామునూరు ఏర్పోర్ట్ అందుబాటులోకి వస్తుంది
- కాకతీయ మెగా టెక్స్ టైల్స్, ఇతర పారిశ్రామిక అభివృద్ధి కి మమునూరు ఎయిర్పోర్ట్ ఎంతగానో ఉపయోగపడనుంది
- కాజీపేట డివిజన్ సహా రైల్వే పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరాం, కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు
- పేద పిల్లల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్లు మంజూరు



**హనుమకొండ, మార్చి 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదని, పేదల అభ్యున్నతి కోసం పాటుపడే చేతల ప్రభుత్వం అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొని మాట్లాడుతూ..15 ఏళ్ల నుండి పెండింగ్ ఉన్న మమునూరు ఎయిర్పోర్ట్ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో సాధించి చూపించారని తెలిపారు. మామునూరు ఎయిర్పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు 205 కోట్లు విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసిందని పేర్కొన్నారు. ఎయిర్పోర్టు కట్టడానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ సిద్ధం చేయాలని ఎయిర్పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసిందన్నారు. మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్చలు జరిపి ఇటీవల నో అబ్జక్షన్ లెటర్ తీసుకొచ్చారన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్స్, ఇతర పారిశ్రామిక అభివృద్ధి కి మమునూరు ఎయిర్పోర్ట్ ఎంతగానో ఉపయోగపడనుందని తెలిపారు. రెండు మూడేళ్లలో వరంగల్ ప్రజలకు ఏర్పోర్ట్ అందుబాటులోకి వస్తుందని ఎంపీ అన్నారు. మాటల్లో చెప్పడం కాదు, చేతల్లో చేసి చూపించిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య కృతజ్ఞతలు తెలియజేశారు. దేశ చరిత్రలోనే ఎస్సి వర్గీకరణ కు సానుకూలంగా నిర్ణయం తీసుకున్న మొదటి సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. కులగణన చేయడానికి ఎవరు సహసించలేదని, అలాంటి సాహసోపేతమైన అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి పూర్తిచేశారన్నరు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వెల్లడించారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందను స్పష్టం చేశారు. మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అందుబాటులో తీసుకొచ్చి అందిస్తున్న ఘనత సీఎం గారిదని అన్నారు. కాజీపేట డివిజన్ సహా రైల్వే పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని కోరినట్లు తెలిపారు. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. పేద పిల్లల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 11 వేల కోట్లను మంజూరు చేసిందన్నారు. 55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో స్కూల్‌కు రూ. 200 కోట్లు చొప్పు పరిపాలన అనుమతులను మంజూరు చేసిందన్నారు. ఫెజ్ 1లో తన పార్లమెంట్ పరిధిలో నాలుగు నుండి ఐదు పాఠశాలలు మంజూరు రావడం జరిగిందని పేర్కొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సీపీఎం శ్రీనివాస్‌కి ఘనంగా వీడ్కోలు



**రామగుండం,మార్చ్10 (పీసీడబ్ల్యూ న్యూస్):** పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో బదిలీ పై వెళ్తున్న సీపీ ఎం. శ్రీనివాస్ కు పోలీసులు గౌరవ వందనం, గజమాలతో సత్కరించి వాహనంలో సీపీ ని హెడ్ క్వార్టర్స్ గేట్ వరకు కమీషనరేట్ పోలీసు అధికారులందరూ సిబ్బంది ప్రత్యేక వాహనం కు ఏర్పాటు చేసిన తాడును లాగి సాదరంగా వీడ్కోలు పలికారు. బదిలీ పై వెళ్తున్న సీపీ మాట్లాడుతూ.... రామగుండం పోలీస్ కమీషనరేట్ లో పని చేసిన సమయం, చేసిన కార్యక్రమాలు మరువలేనివని ఎంతో తృప్తి నీ ఇచ్చాయని తెలియజేశారు. 13 నెలలపాటు చేసిన సమయంలో సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందికి, సీపీఓ సిబ్బందికి ప్రతి ఒక్కరికి సీపీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## పసుపుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ప్రకటించాలి: ఎమ్మెల్యే సంజయ్



**కోరుట్ల మార్చ్10 (పీసీడబ్ల్యూ న్యూస్):** మెట్ పల్లి పట్టణంలోని మార్కెట్ యార్డును సోమవారం ఎమ్మెల్యే సంజయ్ సందర్శించారు.ఆయన మాట్లాడుతూ పసుపుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ప్రకటించాలని కోరు తూ రైతులు మంగళవారం చేస్తు న్న ధర్నాకు ప్రతి ఒక్క రైతు అన్ని పార్టీలకు అతీతంగా ధర్నా లో పా ల్గొనాలని ఎమ్మెల్యే కోరారు.ఓట్ల కో సం రైతులను మోసం చేస్తూ పద విలు తీసుకొని పబ్బంగడుపుతు న్న నాయకులని నిలదీయాలని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల సమ యంలో వచ్చే సీజన్ లో పసుపు రైతులు కోటీశ్వరులు కాబోతున్నా రని విచ్చల విడిగా అబద్ధాలు మా ట్లాడిన నాయకులు ఇప్పుడు రై తులకు సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేసారు బోర్డు పేరుతో కేంద్ర ప్రభుత్వం 15 వేల రూపా యల మద్దతు ధర అని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పార్టీలు ఓట్ల కో సం పసుపు రైతులను మోసం చే సాయని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## తొమ్మిదో వార్డు పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కోరుట్ల మార్చ్10 (పీసీడబ్ల్యూ న్యూస్):** మెట్‌పల్లి తొమ్మిదో వార్డు పద్మ శాలి సేవా సంఘం నూతన అధ్యక్ష కార్యవర్గం సోమవారం ఏక గ్రీవంగా ఎన్నిక జరిగింది.నూతన అధ్య క్షులుగా మాసపత్రి భూపతి ఉపాధ్యక్షులుగా గుంటుక హనుమాన్లుకార్యదర్శిగా చిలివేరి శ్రీనివాస్ కో శాధికారిగా ప సునూరి ఆనందు ప్ర చార కార్యదర్శిగా పొన్న భూపతి గౌరవ అధ్యక్షులుగా రాంపల్లి రమే ష్ సంకు గంగాధర్ సలహాదారులు అంజయ్య జ్ఞానేశ్వర్ చాట్ల గణేష్ సుధాకర్ రాధా స్వరూప కార్యవర్గ సభ్యులుగా రమేష్ నరేష్ సంతోష్ సుదర్శన్ శ్యామ్ విక్రం మోహన్ మ ధు శ్రీనివాస్ నాగేషు ఏకగ్రీవంగా ఎ న్నికైనారు వీరిని సంఘ సభ్యు లు అభినందించి సన్మానం చేశారు. త మను ఏకగ్రీవంగా ఎన్ని కకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞ తలు తెలిపారు.

## డీజిఎఫ్ఆధ్వర్యంలో జర్నలిస్టుల గర్జన

**మంచిర్యాల:మార్చ్10 (పీసీడబ్ల్యూ న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టుల ందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు అక్రమ కేసులను ఎత్తివేయాలంటూ డీజేఎఫ్ జర్నలిస్టుల గర్జన మంచిర్యాల జిల్లా కేంద్రంలో 19.03.2025 బుధవారం నాడు పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తోంది.ఈ గర్జనకు డీజేఎఫ్ మండల,జిల్లా,రాష్ట్ర,జాతీయ నాయకులంతా తప్పక హాజరై సభను విజయవంతం చేయాల్సిందిగా ఆహ్వానం. మంచిర్యాల జిల్లా డీజేఎఫ్ రాష్ట్ర నాయకులంతా నిర్వహించే ఈ గర్జనను విజయవంతం చేసుకోవడాకి అందరూ ఐకమత్యంగా కలిసి సభను గ్రాండ్ సక్సెస్ చేయాల్సిందిగా పలువురు డీజిఎఫ్ నాయకులు కోరారు




# ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై రసమయి తప్పుడు ఆరోపణలు..

- **బురదజల్లడం మానకుంటే భరతం పడతాం.**
- **నోరు జారితే నాలుక చీరేస్తాం**
- **గోసి గొంగడితో వచ్చిన రసమయికి కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?**
- **మోసకారి రసమయి - రాజకీయ అజ్ఞాని**
- **నిరూపించమని కాంగ్రెస్ నేతల సవాల్...**



**తిమ్మాపూర్,మార్చ్10 (పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ శాసనసభ్యుడు డబ్బుల కోసమే సహకార సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. ఎల్ ఎం డీ కాలనీలో క్యాంపు కార్యాలయ ఆవరణలో సోమవారం తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రసమయి అసత్య ఆరోపణలను తూర్పారబడ్డారు.సింగిల్ విండో చైర్మన్లను డబ్బు డిమాండ్ చేసినట్టుగా నిరూపించాలని వారు రసమయికి సవాలు విసిరారు.**నోరు జారితే నాలుక చీరేస్తాం : తాళ్లపల్లి...** రసమయి బాలకిషన్ నోటికొచ్చినట్టు మాట్లాడటం ఇకనైనా మానుకోనుకోవాలని, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై అవాకులు చెవాకులు పేలితే నాలుక చీరేస్తామని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ హెచ్చరించారు. అమాసకో, పున్నానికో వచ్చి పోయే రసమయి వచ్చినప్పుడల్లా ప్రెస్ మీట్లు పెట్టి ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడం ఆయనకు పరిపాటిగా మారిందని విమర్శించారు. అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న కవ్వంపల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇక సహించబోమని, తగిన శాస్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. 25 లక్షలకు సింగిల్ విండో చైర్మన్, 5 లక్షలకు వైస్ చైర్మన్ పదవులు ఇప్పించిన రసమయి నీతులు వల్లించడం అసహ్యంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.**గోసి గొంగడితో వచ్చిన బాలకిషన్ కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయ్ : కోటి** గోసి గొంగడితో వచ్చిన రసమయి బాలకిషన్ కోట్లు విలువ చేసే ఆస్తిపాస్తులు ఎలా సంపాదించాడో చెప్పాలని జిల్లా సహకార కేంద్రబ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికీ అక్రమ సంపాదనే తప్ప నీతివంతంగా సంపాధించలేదని ఆయన స్పష్టం చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడే రసమయి అవినీతి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా, దొంగే దొంగ దొంగ అంటూ అరచినట్టుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.రసమయి అకృత్యాలను, ఆయన వికృత చేష్టలను దగ్గరగా తాను చూశానని, యాటలకు, కోళ్లకు కక్కుర్తిపడే వ్యక్తి అని ఆయన విమర్శించారు. మానకొండూర్ నియోజవర్గంలో 12 సహకార సంఘాలు ఉన్నాయని, వీటిలో 7 సంఘాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో ఆ సంఘాల చైర్మన్ల స్థానంలో తాజాగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని కోటి వివరించారు. వాస్తవాలు తెలుసుకోకుండా డబ్బుల కోసం సదరు సంఘాల చైర్మన్లను ఎమ్మెల్యే వేధింపులకు గురి చేస్తున్నట్టుగా రసమయి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యేగా ఉన్న పది సంవత్సరాల పాటు రైతుల పాలిట నిర్దయగా వ్యవహరించిన బాలకిషన్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం, పంటలు ఎండిపోతున్నాయని గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. వర్షాకాలంలో కంటే ఈసారి ఎక్కువ యూరియాను రైతులకు అందించామని, వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యేను బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. **మోసకారి రసమయి : గంకిడి** పోరండ్ల సింగిల్ విండో చైర్మన్ గా చేస్తానంటూ తన వద్ద 20 లక్షలు తీసుకొని మోసం చేశారని తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి ఆరోపించారు. 40 లక్షలు డిమాండ్ చేయగా, తాను 20 లక్షలు మాత్రమే ఇవ్వగలుగుతానని, అది కూడా భూమి అమ్మి ఇవ్వాల్సి ఉంటుందని చెప్పానని, డబ్బులు తీసుకున్న రసమయి తనకు కాకుండా 30 లక్షలు ఇచ్చిన వ్యక్తికి సింగిల్ విండో చైర్మన్ పదవి ఇప్పించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. వంచనలకు పాల్పడే రసమయి నీతులు వల్లించడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు.**రాజకీయ అజ్ఞాని : బత్తిని** ఎమ్మెల్యేగా పదేళ్లపాటు కొనసాగిన రసమయి బాలకిషన్ విలువలకు పాతరేశారని, ఆయనో రాజకీయ అజ్ఞాని అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆయన ఏనాడూ హుందాగా వ్యవహరించలేదని, తనకు ఉన్న అవలక్షణాలన్నీ ఇతరుల్లో ఉన్నాయనుకొనే భ్రమలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పై తప్పుడు ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సహకార సంఘాల్లో గోల్ మాల్ కు పాల్పడిన చైర్మన్లను తప్పిస్తే తప్పేంటని ఆయన సూటిగా ప్రశ్నించారు. **రసమయికి డబ్బుపైనే యావ ఎక్కువ : ఊట్కూరి...** రసమయికి ప్రజాసేవ కన్నా డబ్బు సంపాదనపైననే యావ ఎక్కువ అని సెస్ మాజీ డైరెక్టర్, ఇల్లంతకుంట మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణారెడ్డి విమర్శించారు. డబ్బు కోసం ఏమైనా చేయగలుగుతాయని, ఈ విషయంలో తన,మన అనే తేడాలు, మినహాయింపులు ఉండవని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎవరెవరి వద్ద డబ్బులు తీసుకొని పదవులు ఇప్పించారో అందరికీ తెలుసుని, రసమయి చెప్పే మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి (గన్నేరువరం),బి.రాఘవరెడ్డి (ఇల్లంతకుంట), పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కనకం అశోక్, గోపు శ్రీనివాస్ రెడ్డి, మామిడి అనిల్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బండారు రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, చెన్నబోయిన రవి, కుంటి మల్లేశం, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మాడ తిరుపతి రెడ్డి ఒగ్గు దామోదర్, పులి కృష్ణ,అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, లింగాల మల్లారెడ్డి, ,బొడ్డు సునీల్, మాతంగి అనిల్,పోలు రాము , సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సి.ఆర్.పిల పని తీరు అగమ్య గోచరం

- **కాంప్లెక్స్ హెచ్.ఎమ్ లకు సహకరించని సిఆర్పీలు**
- **కాంప్లెక్స్ హెచ్ఎంలకు సిఆర్పి లకు మధ్య సమన్వయ లోపం**
- **మండలంలో పాఠశాలలకు ఉపాధ్యాయుడు రాకుంటే సీ.ఆర్.పి వెళ్లడు**






**బయ్యారం, మార్చి 10(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో విద్యా విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏజెన్సీలో విద్య పాఠశాల పనితీరు అగమ్య గోచరంగా తయారై అడిగే వారు లేరు కదా.. వారు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైనట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మండలంలో మండల విద్యాశాఖ కాంప్లెక్స్ హెచ్ఎం లకు పరోక్ష సహకార అందిస్తూ ఎప్పటికప్పుడు సీఆర్పీలు పని చేయవలసి ఉన్నా,కొందరు విధులు సక్రమంగా నిర్వహించడం లేదనే ఆరోపణలు బలంగా ఉన్నాయి..మండలంలో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు 68, ఎంపీపీ ఎస్ 45 , ఎంపీపీ హెచ్ ఎస్ 9 జియుపిఎసు 5, ఏ హెచ్ ఎస్01 ,ప్రయు వేటు పాఠశాలలు 5,కేబిజీబి 1, ఏకలవ్య 1, ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం,మండలంలో సిఆర్పీలు 5, కాంప్లెక్స్ హెచ్ ఎమ్ లు 8 విధులు నిర్వహిస్తున్న ట్లు సమాచారం.ఆర్సినెంబర్.205, తేది 16.02.2017 సిఆర్పి ల విధులు,బాధ్యతలు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో అత్యవసరంగా ఎవరైనా ఉపాధ్యాయ సిబ్బంది సెలవు పెట్టినట్లు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడికి అందిన సమాచారం తో ఆ పాఠశాలలో సిఆర్పి విధులు నిర్వహిస్తూ కాంప్లెక్స్ సిబ్బందితో,మండల విద్యాశాఖ అధికారి తో ఎప్పటికప్పుడు అందు బాటులో ఉంటూ విధులు నిర్వహించాలి.మండలంలో కాంప్లెక్స్ హెచ్ ఎమ్ లకు సమాచారం లేకుండా నే అరకొర నిధులు నిర్వహణ చేస్తున్నారు.ఇవే కాకుండా క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కొత్త జాబ్ చార్ట్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహించడంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ , అసిస్టెంట్ సెక్రటరీకి సహాయం చేయడానికి పాఠశాల సముదాయ రికార్డుల నిర్వహణ,పాఠశాలల నుండి డేటా సేకరణ ,ఏకీకరణ,పిల్లల వయస్సు సర్వే నిర్వహించడం,డేటాను నవీకరించడం పాఠశాల వారీగా,తరగతి వారీగా, పాఠశాలలో,బడి బయట ఉన్న పిల్లల డేటాను సేకరించడం.కాంప్లెక్స్ వారీగా, పాఠశాలల వారీగా మంజూరు చేయబడిన ఉపాధ్యాయ పోస్టుల డేటాను సేకరించడం,నిర్వహించడం. పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్య ఖాళీగా ఉన్న పోస్టుల సంఖ్య,నివాస ప్రాంతంలో ఒకటి నుండి మూడు కిలోమీటర్ల పరిధిలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యకు ప్రాప్యతపై డేటా సేకరణ నిర్వహణ చేయాలి. కెజీబీవిలు,ఎమ్.ఎస్.ఎస్ లు, పొరుగు పాఠశాలలు,ఆర్.ఎస్ టీ.సీ లు, ఎన్.ఆర్.ఎస్.టీ సీలు, పాఠశాల సముదాయాలకు సంబంధించిన డేటా సేకరణ, నిర్వహణ.సంబంధిత పాఠశాల సముదాయ పరిధిలోని అన్ని పాఠశాలలను నెలలో కనీసం రెండుసార్లు సందర్శించాలి.గ్రాంట్ల వినియోగం,రికార్డుల నిర్వహణ మొదలైన రికార్డులను పరిశీలించాలి,పాఠశాల నిర్వహణ కమిటీల సమావేశాలకు హాజరు కావడం, సమావేశాలలో పిల్లల పనితీరును ప్రదర్శించడానికి ప్రోత్సహించడం.డస్టర్ పాఠశాలల్లో అమలులో ఉన్న కంప్యూటర్ విద్యను పరిశీలించడం.పాఠశాల సముదాయ స్థాయిలో పిల్లలకు వివిధ అవసరాలకు అనుగుణంగా పోటీలను నిర్వహించడం.మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, పర్యవేక్షించడం,ఉన్నత తరగతులకు పంపడం.పాఠశాలల్లో ఆర్టీఈ చట్టం అమలును పర్యవేక్షించడం, స్వచ్ఛ భారత్ నిర్వహించడం,అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ చేయాలి. మండలంలో సిఆర్పి విధులు కాగితాలకే పరిమితం, క్షేత్రస్థాయి లో ఎక్కడా వీరి పని తీరు కనపడని రహస్యం.

## విగ్రహాలను ఆవిష్కరించకుంటే పోరాటం ఉధృతం చేస్తాం: పొలిటికల్ జెఏసి నేతలు

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి10(పీసీడబ్ల్యు న్యూస్):** తిమ్మాపూర్ మండల కేంద్రంలో నెలకొల్పిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం విగ్రహాల ముసుగులు తొలగించి ఆవిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేయాలని రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన మాజీ జెడ్పీటిసి ఇనుకొండ జితేందర్ రెడ్డి పొలిటికల్ జేఏసీ నేతలకు సూచించారు.తిమ్మాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం పక్కన రిలే నిరాహారదీక్షలను సోమవారం సాంబారి కొమురయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జెఏసి,నాయకులు మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం మండల కేంద్రంలో నెలకొల్పిన మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జెఏసి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు దశలవారీగా వినతి పత్రాలు సమర్పించామని అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ ఇంతవరకు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగ నిర్మాత,ఉప ప్రధాని విగ్రహాలను ముసుగులు వేసి అవమాన పరచడం సమంజసం కాదని, ఇప్పటికైనా అధికారులకు సానుకూలంగా స్పందించి ముసుగులు తొలగించి ఆవిష్కరించేందుకు సహకరించాలని కోరారు.లేనిపక్షంలో మండలంలోని అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి,చైతన్యం కలిగించి మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించే వరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తూనే,పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పొలిటికల్ జేఏసీ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వంతడుపుల సంపత్,సుగుర్తి జగదీశ్వరా చారి,దుండ్ర రాజయ్య యాదవ్,మాతంగి శంకర్,సముద్రాల లక్ష్మన్,బోయిని కొమురయ్య,దమ్మననేని నర్సింగరావు,మాతంగి అశోక్,పాశం అశోక్ రెడ్డి,కనకం రాములు,పారునంది జలపతి,ఎల్కపెల్లి సంపత్,వడ్లూరి శంకర్, మాతంగి లక్ష్మన్,కన్నం లక్ష్మన్,ఎల్కపెల్లి సిద్దార్థ్,తాటి పెల్లి సంపత్, ఉప్పులేటి రాజు,పడాల ప్రసాద్ గౌడ్,గంగిపెల్లి సంపత్,,గాజ సాగర్,ఎడ్ల భూంరెడ్డి,సంగుపట్ల మల్లేశం,,బోయిని తిరుపతి తదితరులతో సుమారు 60 మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అందమైన భామతో కలిసి స్టేడియంలో మెరిసిన చాహల్



భార్య ధనుశ్రీతో అధికారికంగా విడాకులు తీసుకున్న తరువాత టీమ్ ఇండియా లెగ్ స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ ఒంటరి జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. కానీ ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్‌లో ఓ అందమైన భామతో హుషారుగా కన్పించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ ఫోటోలు, వీడియో వైరల్ అవుతున్నాయి. ఈ అందమైన భామ ఎవరనే చర్చ నడుస్తోంది. దుబాయ్ వేదికగా ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా విజయంతో పాటు మరో దృశ్యం చర్చనీయాంశంగా మారింది. భార్య ధనుశ్రీతో విడాకులు తీసుకున్న తరువాత నిన్న ఒక్కసారిగా స్టేడియంలో మెరిశాడు. అది కూడా ఓ అందమైన భామతో కలిసి. అమ్మాయి పక్కన కూర్చుని మ్యాచ్ అసాంతం ఎంజాయ్ చేశాడు. చాహల్ పక్కన ఉన్న అమ్మాయి ఎవరనే చర్చ మొదలైంది. ఈ ఫోటోలు, వీడియోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఈ బ్యూటీతో డేటింగ్ చేస్తున్నాడంటూ ఊహాగానాలు వస్తున్నాయి. అసలీ అందమైన భామ ఎవరు..ఏమా కథ. ఈ అమ్మాయి పేరు ఆర్‌జే మహ్వాష్. సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేట్ చేస్తుంది. ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో ఆమె వాయిస్‌కు డిమాండ్ ఉంది. బిగ్‌బాస్, నెట్‌ఫ్లిక్స్‌లో సిరీస్ చేసేందుకు ఆఫర్ కూడా వచ్చిందని తెలుస్తోంది. సెక్షన్ 108 సినిమా ఈమెనే నిర్మించింది. ధనుశ్రీతో విడాకుల తరువాత యుజువేంద్ర చాహల్ ఈమెతో సన్నిహితంగా ఉంటున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఇద్దరి డేటింగ్ గురించి వార్తలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. గత ఏడాది క్రిస్మస్ విందులో కూడా ఇద్దరూ కలిసి కన్పించారు. ఉత్తరప్రదేశ్ అలీగఢ్ యూనివర్శిటీలో డిగ్రీ చేసిన ఆర్‌జే మహ్వాష్ ఆ తరువాత ఢిల్లీలోని జామియా మిల్లియా యూనివర్శిటీలో మాస్ కమ్యూనికేషన్ పీజీ చేసింది. రేడియో జాకీగా కెరీర్ ప్రారంభించిన ఆర్‌జే మహ్వాష్ భారీగా అభిమానుల్ని సంపాదించుకుంది.

# ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో ఎవరు కీలకం?




ఛాంపియన్స్ ట్రోఫీ 2025 భారత్ కైవసం చేసుకున్న తరువాత దేశమంతా టీమ్ ఇండియా ఆటగాళ్లపై ప్రశంసలు కురిపిస్తోంది. ఒక్క ఓటమి లేకుండా అందర్నీ ఓడిస్తూ ఫైనల్‌కు చేరుకున్న తీరుకు హ్యాట్సాప్ చెప్పక తప్పదు. లీగ్ దశ నుంచి సెమీఫైనల్స్, ఫైనల్స్ అన్నింటా టాస్ ఓడినా విజయం మాత్రం దూరం కాలేదు. రోహిత్ శర్మ నేతృత్వంలో టీమ్ ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కైవసం చేసుకోవడంలో క్రెడిట్ ఎవరికి దక్కుతుందనేది ప్రధానంగా ఇప్పుడు చర్చనీయాంశమైంది. ముఖ్యంగా రోహిత్ శర్మకు పెద్ద పీట వేయాలి. ఎందుకంటే డెడ్లీ పిచ్‌పై నలుగురు స్పిన్నర్లతో రంగంలో దిగి ఎప్పటికప్పుడు బౌలింగ్ మార్చుతూ సమయానుకూలంగా వికెట్లు దక్కించుకుని టీమ్ ఇండియాను విజయం దిశగా నడిపించాడు. అద్భుతమైన ఫామ్‌తో అందరి నోళ్లు మూయించాడు. సీనియర్లు ఇక ఆటకు దూరం కావల్సిందే, రిటైర్‌మెంట్ ప్రకటించాల్సిందే అంటూ వచ్చిన విమర్శలు ఇప్పుడు ఆగిపోయాయి. ఎందుకంటే జట్టు విజయంలో ఆ సీనియర్లే దిక్కయ్యారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లా, కేఎల్ రాహుల్ అవసరానికి తగ్గట్టుగా ఆడి రాణించారు. ఫైనల్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ చెలరేగడం, పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో విరాట్ కోహ్లి సెంచరీతో సమాధానం చెప్పడం, సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ నిలబడి గెలిపించడం అందరికీ తెలిసిందే. మొన్నటి వరకు విమర్శలు ఎదుర్కొన్న ఈ ముగ్గురు సీనియర్లు జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఇక టీమ్ ఇండియా విజయంలో బౌలర్లదే పైచేయి అని చెప్పాలి. ఎప్పటికప్పుడు వికెట్లను పడగొడుతూ ప్రత్యర్థి జట్లను ఇరకాటంలో పెట్టగలిగారు. ముఖ్యంగా మొహమ్మద్ షమి, వరుణ్ చక్రవర్తిలు చెరో మ్యాచ్‌లో ఐదు వికెట్ల ఫీట్ సాధించడం విశేషం. ఇక కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ స్పిన్‌తో ప్రత్యర్థుల్ని కట్టడి చేయగలిగారు. మొత్తానికి బౌలర్లు, సీనియర్లు కలిపి ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియాను ఛాంపియన్‌గా నిలిపారు.

# మరికొన్నేళ్ల పాటు వన్డేలు ఆడతా

**● మా గురించి దుష్ప్రచారం చేయొద్దు: టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. కీలకమైన మ్యాచ్ లో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్న రోహిత్ శర్మ తన కెరీర్ ప్లాన్ పై స్పందించాడు. తాను వన్డే ఫార్మాట్ నుంచి రిటైర్ కావడం లేదని స్పష్టం చేశాడు. తాను రిటైర్ అవుతున్నానంటూ దుష్ప్రచారం చేయవద్దని సైతం రోహిత్ శర్మ సూచించాడు. మరికొన్నేళ్ల పాటు వన్డేలు ఆడతానని చెప్పడంతో 2027 వన్డే వరల్డ్ కప్ నెగ్గడమే రోహిత్ శర్మ బిగ్ టార్గెట్ అని హాట్ టాపిక్ అవుతోంది.మాకు మద్దతు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. దుబాయ్ మాకు హోమ్ గ్రౌండ్ కాదు కానీ ప్రేక్షకుల మద్దతుతో దీన్ని మా హోమ్ గ్రౌండ్‌గా మార్చారు. ఈ విజయం చాలా సంతృప్తినిచ్చింది. మా స్పిన్నర్లపై ఎన్నో చాలా అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్లుగా వారు రాణించారు. మంచి బౌలింగ్‌తో టోర్నీకి వచ్చాం. కేఎల్ రాహుల్ స్థిరంగా ఉన్నాడు. నిలకడగా ఆడుతూ ఒత్తిడికి ఎప్పుడూ భయపడలేదు. ఒత్తిడిలో తను సరైన షాట్లను ఎంచుకుంటాడు. బ్యాటర్లు కీలక సమయంలో రాణించి పరుగులు చేశారు. వరుణ్ చక్రవర్తిలో ఏదో తెలియని మ్యాజిక్ ఉంది. ఇలాంటి పిచ్‌లపై ఆడితే జట్టులో కచ్చితంగా వరుణ్ లాంటి ఆటగాళ్లు ఉండాలని కెప్టెన్ కోరుకుంటాడు. మొదట్లో ఆడకపోయినా, తరువాత అవకాశాలు సద్వినియోగం చేసుకుని వికెట్ల వేట కొనసాగించాడు. మాకు ఎంతో మద్దతు తెలిపిన అభిమానుకు థ్యాంక్స్. వారికి మా అందరి తరఫున కృతజ్ఞతలు. 'గతంలో వరల్డ్ కప్ ముందు అప్పటి కోచ్ రాహుల్ ద్రావిడ్ తో మాట్లాడా. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సైతం కోచ్ గౌతం గంభీర్ తో నా బ్యాటింగ్ గురించి మాట్లాడాను. భిన్నంగా ట్రై చేయాలని, జట్టు కోసం నా శైలిని మార్చుకుని మొదట్నుంచీ దూకుడుగా ఆడాలని చర్చించా. కొన్ని ప్రయోగాలు చేసినప్పుడు అన్ని ఫలితాలు మనకు అనుకూలంగా రావు. స్వభావాన్ని బట్టి అర్థం చేసుకుని ఆడటం కాకుండా, అటాకింగ్ మోడ్ లోకి వెళ్లాను. జట్టు ప్లాన్ ప్రకారం చాలా వరకు అమలు చేశాం. మాకు బ్యాటింగ్ లో డెప్త్ ఉంది. 5, 6 వికెట్లు తరువాత సైతం జడేజా బ్యాటింగ్ కు వస్తాడు. దాంతో చివర్లో వాళ్లు ఫినిష్ చేస్తారని గట్టిగా నమ్మేవాడ్ని. అందువల్లే చాలా మ్యాచ్ లలో వేగంగా ఆడేందుకు ప్రయత్నించి వికెట్లు సమర్పించుకున్నానని' రోహిత్ శర్మ తెలిపాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో మొదట న్యూజిలాండ్ ను 50 ఓవర్లలో 7 వికెట్లకు 251కే కట్టడి చేసిన భారత్ మరో 6 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. ఛాంపియన్స్ ట్రోఫీని మూడు సార్లు నెగ్గిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. గంగూలీ కెప్టెన్సీలో ఒకసారి, ధోనీ సారథ్యంలో ఒకటి, తాజాగా రోహిత్ శర్మ మూడో కప్ అందించాడు.




# అనవసరమై పుకార్లు వద్దు, థాంక్స్

**● సోషల్ మీడియాలో పుకార్లపై జడేజా**



2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత టీమ్‌ఇండియా సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటిస్తారని కథనాలు వచ్చాయి. అయితే ఈ ప్రచారంపై రోహిత్, విరాట్ ఆదివారం మ్యాచ్? అనంతరం స్పందించారు. ఇప్పట్లో రిటైర్మెంట్ ఆలోచనలు లేవని క్లారిటీ ఇచ్చేశారు. కానీ, జడేజా మాత్రం కచ్చితంగా వైట్?బాల్ క్రికెట్?కు గుడ్? బై చెబుతాడని ప్రచారం కొనసాగింది. ఫైనల్ మ్యాచ్?లో జడేజా తన బౌలింగ్ కోటా పూర్తి చేసిన తర్వాత విరాట్?ను హగ్ చేసుకున్నాడు. అయితే జడ్డూ తన కెరీర్?లో ఆఖరి స్పెల్ బౌలింగ్ చేసేశాడని, అందుకే విరాట్? ఎమోషల్ హాగ్ ఇచ్చాడని వార్తలు వచ్చాయి. కానీ, మ్యాచ్ తర్వాత జడ్డూ కూడా తన రిటైర్మెంట్ గురించి మాట్లాడలేదు. ప్రస్తుతం తన రిటైర్మెంట్?పై ప్రచారం సాగుతున్న నేపథ్యంలో జడ్డూ తాజాగా స్పందించాడు. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేశాడు. 'అనవసరమై పుకార్లు వద్దు, థాంక్స్' అంటూ ఇన్?స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చాడు. అంటే తన రిటైర్మెంట్?పై వస్తున్నవన్నీ రూమర్సే అని జడ్డూ ఈ విధంగా క్లారిటీ ఇచ్చేశాడు. తాను కూడా మరికొంత కాలం వన్డేల్లో కొనసాగనున్నట్లు చెప్పకనే చెప్పాడు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు. ఓ వైపు ట్రోఫీ నెగ్గిన ఆనందం, మరోవైపు సీనియర్లు ఇంకా జట్టులో కొనసాగుతున్నందుకు హ్యాపీగా ఫీలవుతున్నారు. ఛేజింగ్ చివర్లో హార్దిక్ పాండ్య ఔట్ అవ్వడం వల్ల రవీంద్ర జడేజా క్రీజులోకి వచ్చాడు. అప్పటికి భారత్ విజయానికి 15 బంతుల్లో 11 పరుగులు కావాలి. జడ్డూ తాను ఎదుర్కొన్న తొలి రెండు బంతుల్లో 4 పరుగులు చేశాడు. ఇక 7 బంతుల్లో 2 పరుగులు కావాల్సి దశలో జడ్డూ ఫోర్ బాది, ఒక ఓవర్ మిగిలి ఉండగానే మ్యాచ్ ముగించేశాడు. అనంతరం పుష్ప రేంజ్?లో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. జడ్డూ అంటే నేషనల్ కాదు ఇంటర్నేషన్ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు.

# ఐపీఎల్ సీజన్ నుంచి తప్పుకున్న ?హ్యారీ బ్రూక్

**- హ్యారీ బ్రూక్‌పై బ్యాన్ పడే అవకాశం**

ఐసీసీ ఛాంపియన్స్ 2025 ట్రోఫీ ఘనంగా ముగిసింది. మరో 12 రోజుల్లో మెగా లీగ్ ఐపీఎల్ 2025 అభిమానులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో దిల్లీ క్యాపిటల్స్‌కు ఊహించని షాక్ తగిలింది. ఓ స్టార్ ప్లేయర్ జట్టుకు దూరం కానున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్ నుంచి తాను తప్పుకుంటున్నట్లు ఇంగ్లాండ్ స్టార్?బ్యాటర్?హ్యారీ బ్రూక్ తెలిపాడు. తదుపరి సిరీస్‌ల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్రూక్ పేర్కొన్నాడు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు క్షమాపణలు కూడా చెప్పాడు. అయితే ఆ మధ్య జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రూ.6.25 కోట్ల భారీ ధరకు బ్రూక్‌ను దిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. పైగా బ్రూక్.. డబ్బులు పెట్టిన కొనుగోలు చేశాక ఐపీఎల్ నుంచి వైదొలగడం ఇది వరుసగా రెండో సారి. గత సీజన్ లోనూ వ్యక్తిగత కారణాలతో దూరమయ్యాడు.బీసీసీఐ కొత్త రూల్స్ ప్రకారం.. వేలంలో అమ్ముడుపోయిన ప్లేయర్, ఆ తర్వాత ఐపీఎల్ నుంచి తప్పుకోకూడదు. ముఖ్యంగా సరైన కారణంగా లేకుండా తప్పుకుంటే అతడిపై రెండేళ్ల నిషేధం పడుతుంది. కాబట్టి హ్యారీ బ్రూక్‌పై బ్యాన్ పడే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఓటమి నేపథ్యంలో ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్సీకి జోస్ బట్లర్ రాజీనామా చేశాడు. అతడి స్థానంలో బ్రూక్ కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యే అవకాశం ఉంది. అందుకే అతడు జట్టు కోసం ఇప్పుడు ఐపీఎల్ ను వదులుకునేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.

# అయ్యర్‌పై రోహిత్ శర్మ ప్రశంసలు

**● అతడు ఓ సైలెంట్ హీరో అంటూ పొగడ్తలు**

ఛాంపియన్స్ ట్రోఫీలో నిలకడగా రాణించిన టీమ్‌ఇండియా టైటిల్ దక్కించుకుంది. ఈ టోర్నీలో జట్టు మొత్తం అద్భుతంగా రాణించింది. ఒక్కో మ్యాచ్?లో ఒక్కో ప్లేయర్ అదరగొట్టాడు. ఈ విజయంలో జట్టులోని ప్లేయర్లంతా ముఖ్య పాత్ర పోషించారు. మరీ ముఖ్యంగా యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్. నాలుగో స్థానంలో వచ్చిన అయ్యర్ ఈ టోర్నీలో జట్టుకు వెన్నుముకలా నిలబడ్డాడు. దీంతో కెప్టెన్ రోహిత్ శర్మ అయ్యర్?పై ప్రశంసలు కురిపించాడు. ఫైనల్ మ్యాచ్ అనంతరం అయ్యర్ గురించి రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అతడు ఓ సైలెంట్ హీరో అని హిట్?మ్యాన్ కొనియాడాడు. 'పరిస్థితులు కష్టంగా ఉంటాయని మాకు తెలుసు. కానీ, అందుకు మేము బాగా అలవాటు పడ్డాం. ఛాంపియన్స్ ట్రోఫీలో మొదటి మ్యాచ్ బంగ్లాతో ఆడాం. ఆ మ్యాచ్?లో 230 పరుగుల లక్ష్య ఛేదనే. కానీ వికెట్ కొంచెం నెమ్మదిగా ఉందని మాకు తెలుసు. అప్పుడు భాగస్వామ్యాలు నెలకొల్పడం అవసరం. అప్పుడు శ్రేయస్ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు' 'పాకిస్థాన్, కివీస్?తో ఆడిన లీగ్ మ్యాచ్?ల్లోనూ శ్రేయస్ ఆదుకున్నాడు. ఇక ఫైనల్ మ్యాచ్?లో నేను మూడో వికెట్?గా ఔటయ్యాను. ఆ పరిస్థితుల్లో జట్టుకు 50-70 పరుగుల భాగస్వామ్యం అవసరం. అప్పుడు శ్రేయస్ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. పరిస్థితులకు అనుగుణంగా బ్యాటింగ్ చేశాడు. అతడు ఈ టోర్నమెంట్?లో సైలెంట్ హీరో అని మర్చిపోవద్దు' అని రోహిత్ శర్మ వ్యాఖ్యానించాడు.ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ టీమ్?ఇండియాకు చాలా కీలకమయ్యాడని రోహిత్ అభిప్రాయపడ్డాడు. సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో విరాట్ కలిసి భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడని కొనియాడాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టు కష్టకాలంలో ఉన్నప్పుడు శ్రేయస్ ఆదుకున్నాడని హిట్?మ్యాన్ ప్రశంసించాడు.కాగా, గతేడాది అయ్యర్ తన




కెరీర్‌లో కఠిన పరిస్థితులను చవిచూశాడు. క్రమశిక్షణా చర్యల్లో భాగంగా అయ్యర్‌ను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించింది. అంతేకాకుండా జాతీయ జట్టుకు కూడా అయ్యర్ దూరమయ్యాడు. ఈ క్రమంలో అతడి పని అయిపోయిందని అంతా అనుకున్నారు. కానీ అయ్యర్ మాత్రం పడిలేచిన కేరటంలా తిరిగొచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో 243 పరుగలు చేశాడు. ఈ క్రమంలో ఓవరాల్?గా ఈ టోర్నీలో ఎక్కువ పరుగులు చేసిన రెండో బ్యాటర్?గా నిలిచాడు. అలాగే టీమ్‌ఇండియా తరఫున హయ్యెస్ట్ రన్స్ శ్రేయస్ అయ్యర్?వే కావడం విశేషం.



# కీర్తి సురేష్‌ను భయపెట్టిన పాత్ర ..!

కేరళలో పుట్టినప్పటికీ తమిళ్‌లో ఎక్కువ సినిమాలు చేసి తమిళ ముద్దుగుమ్మ అనిపించుకున్న కీర్తి సురేష్ ఇటీవలే పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని మొదలు పెట్టింది. సుదీర్ఘ కాలంగా ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడంతో కీర్తి సురేష్ చాలా ఆనందంగా ఉంది. కోలీవుడ్‌లో వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా దూసుకు పోతుంది. మరో వైపు బాలీవుడ్‌లోనూ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం వెబ్ సిరీస్‌ను సైతం అక్కడ చేస్తుంది. టాలీవుడ్‌లోనూ ఈ అమ్మడికి మంచి క్రేజ్, డిమాండ్ ఉంది. ఇంతగా బిజీగా ఉన్న సమయంలో కీర్తి సురేష్ పెళ్లి చేసుకోవడంను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. మరో ఐదేళ్లు ఆగిన తర్వాత పెళ్లి చేసుకుని ఉంటే కెరీర్‌లో చాలా సాధించి ఉండేవారు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.తాజాగా కీర్తి సురేష్ ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా తన కెరీర్‌లో అత్యంత కఠినమైన సమయం ఏంటని, తన కెరీర్ మొత్తం మీద షూటింగ్ చేస్తున్న సమయంలో ఛాలెంజింగ్‌గా అనిపించిన సినిమా ఏంటి అనే విషయాలపై కీర్తి సురేష్ స్పందించింది. తెలుగులో నటించిన మహానటి సినిమా సమయంలో కీర్తి సురేష్ తీవ్రమైన ఒత్తిడికి గురి అయిందట. మహానటి సావిత్రి పాత్రను తాను పోషించగలనా అనే అనుమానం వ్యక్తం చేసిందట. ఎంతో మంది చేయలేం అంటూ తిరస్కరించిన తర్వాత కీర్తి సురేష్ ఛాలెంజ్‌గా తీసుకుని సావిత్రి పాత్రలో నటించింది. సినిమాలో అద్భుతంగా నటించి ఏకంగా జాతీయ అవార్డును సైతం సొంతం చేసుకుంది. మహానటి సినిమాలోని కీర్తి సురేష్ నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతే కాకుండా ఆ సినిమా కారణంగా పాన్ ఇండియా రేంజ్‌లో కీర్తి సురేష్ కి మంచి డిమాండ్ పెరిగింది. ఇండస్ట్రీలో కీర్తి సురేష్ అంటే ఓ బ్రాండ్ అనే స్థాయిలో మహానటి సినిమా ఆమెకు పేరు తెచ్చి పెట్టింది. ఆ సినిమా కారణంగా చాలా లేడీ ఓరియంటెడ్ సినిమా ఆఫర్లు కీర్తి సురేష్ వద్దకు వచ్చాయి. అందులో కొన్నింటికి ఓకే చెప్పిన కీర్తి సురేష్ ఆ సినిమాల్లోనూ తన నటనతో మెప్పించింది. కీర్తి సురేష్ టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోల సినిమాల్లో ఆఫర్ల కోసం వెయిట్ చేస్తుంది. మరో వైపు కోలీవుడ్‌లో మాత్రం క్రమం తప్పకుండా సినిమాలు చేసేందుకు గాను ఆఫర్లు వస్తూనే ఉన్నాయి.

## కన్నప్ప' నుంచి... 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ప్రేమ పాట విడుదల




డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'పై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. శివా శివా శంకర పాట, రీసెంట్‌గా రిలీజ్ చేసిన రెండో టీజర్‌తో సినిమా మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ మూవీని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో మరింతగా ప్రమోషనల్ కార్యక్రమాలను పెంచేశారు. ఈ సందర్భంగా ఓ బ్యూటీఫుల్ లవ్ మెలోడీ సాంగ్‌ను సోమవారం నాడు రిలీజ్ చేశారు.విష్ణు మంచు, ప్రీతి ముకుందన్ కనిపించే 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ఈ పాటను తాజాగా విడుదల చేశారు. ఈ పాటను రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ బాణీ హృదయాన్ని హత్తుకునేలా ఉంది. శ్రీమణి సాహిత్యం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ సాంగ్ చిత్రీకరించిన తీరు, ఇక ప్రభు దేవా, బృందా కొరియోగ్రఫీ చేసిన విధానం, విష్ణు మంచు–ప్రీతి ముకుందన్‌ను చూపించిన తీరు, వారిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది.శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను వెండితెరపై ఆవిష్కరించబోతోన్నారు. విష్ణు మంచు కన్నప్పగా, అక్షయ్ కుమార్ శివుడిగా, ప్రభాస్ రుద్రుడిగా, కాజల్ పార్వతీ మాతగా ఈ చిత్రంలో కనిపించనున్నారు. మోహన్ బాబు, మోహన్‌లాల్, బ్రహ్మానందం వంటి అద్భుతమైన తారాగణంతో తెరకెక్కిన కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## శ్రీలీలకు చిరు సత్కారం



మెగాస్టార్ చిరంజీవి ఉమెన్స్ డే సందర్భంగా తన చెల్లెళ్లు మాధవి రావు, విజయ దుర్గ, తల్లి అంజనీదేవి, భార్య సురేఖతో కలిసి ఉన్న ఫోటోలను పోస్ట్ చేస్తూ తనతో పని చేసిన హీరోయిన్లతో పాటూ ప్రతీ ఒక్కరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలిపిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు టాలీవుడ్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల కూడా చిరంజీవిని కలిసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్న ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసి అందరికీ షాకిచ్చింది. ప్రస్తుతం విశ్వంభర షూటింగ్ అన్నపూర్ణ స్టూడియోస్ లో వేసిన స్పెషల్ సెట్స్ లో జరుగుతుంది. అదే స్టూడియోలో మరో షూటింగ్ లో ఉన్న శ్రీలీల, చిరంజీవి అక్కడే ఉన్నారన్న విషయాన్ని తెలుసుకుని ఆయన్ను కలవడానికి విశ్వంభర సెట్స్ కు వెళ్లింది. ఆ రోజు ఉమెన్స్ డే కావడంతో చిరంజీవి అక్కడే శ్రీలీలను శాలువా కప్పి సన్మానించి దుర్గాదేవి ప్రతిరూపమున్న శంఖాన్ని బహుమతిగా ఇచ్చారు. ఈ విషయాన్ని స్వయంగా శ్రీలీలనే సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. ఓజీ శంకర్ దాదా ఎంబీబీఎస్ అంటూ మెగాస్టార్ తో దిగిన ఫోటోలను షేర్ చేసింది శ్రీలీల. మెగాస్టార్ ఆమెకు ఇచ్చిన ఆతిథ్యానికి ఎంతో సంబరపడిపోయిన శ్రీలీల, సెట్స్ లో తాను తిన్న రుచికరమైన ఉప్మా మరియు దోసెల గురించి కూడా ప్రస్తావించింది. ఉమెన్స్ డో రోజున చిరంజీవి గారు తనకు ఇచ్చిన బహుమతి చాలా ప్రత్యేకమని శ్రీలీల ఆ ఫోటోలను షేర్ చేస్తూ చెప్పుకొచ్చింది. ఇక శ్రీలీల నటించిన రాబిన్‌హుడ్ సినిమా రిలీజ్ కు రెడీ గా ఉంది. నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మార్చి 28న రిలీజ్ కానుండగా, ఈ సినిమా ప్రమోషన్స్ డిఫరెంట్ గా జరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఎట్రాక్ట్ చేస్తున్నాయి. దీంతో పాటూ బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ తో చేస్తున్న ఆషికి3 కోసం కూడా శ్రీలీల రెడీ అవుతుంది. మొత్తానికి శ్రీలీల పలు ఇండస్ట్రీల్లో తన సత్తా చాటుతూ రోజురోజుకీ మరింత బిజీగా మారిపోతుంది.



## అందాల తారకు లక్కీ ఆఫర్

'హరిహర వీరమల్లు సినిమాలో పంచమి అనే పాత్రలో నటిస్తోంది నిధి అగర్వాల్. ఆమె పాత్రలో గ్లామర్‌తో పాటు యాక్షన్ కూడా బాగానే ఉంటుందట. ఇప్పుడు నిధి అగర్వాల్‌కి మరో క్రేజీ ఛాన్స్ దొరికిందట. తమిళ హీరో సూర్య తెలుగులో ఎప్పుడు మంచి సినిమా చేస్తారా? అని తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఆ సమయం ఇప్పుడు వచ్చేసింది.ఈ క్రమంలో దర్శకుడు వెంకీ అట్లూరికి సూర్య ఓకే చెప్పారు. ఏ గెటప్‌లు, సందేశాలు ఏమీ లేకుండా చక్కటి లవ్ స్టోరీని వెంకీ, సూర్యకి చెప్పారు. ఈ సినిమా జూన్ నుంచి ప్రారంభం కాబోతుంది. అయితే ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్‌కి స్కోప్ ఉందట. రెండో హీరోయిన్‌గా నిధి అగర్వాల్‌ను తీసుకోవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సితార నాగవంశీ ఈ సినిమాకి నిర్మాత. అన్నట్టు ఈ సినిమాకు మెయిన్ హీరోయిన్‌గా భాగ్యశ్రీ భోర్సేను తీసుకునే ప్లాన్‌లో ఉన్నారు. హరిహర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ పాత్ర విషయానికి వస్తే.. ఆమె పాత్ర చాలా బలంగా ఉంటుందని, సినిమాలో ఆమెకి ఓ బ్యాక్ స్టోరీ కూడా ఉంటుందని తెలుస్తోంది.

## అఖిల్ స్ట్రాంగ్ లైనప్..



అఖిల్ అక్కినేని కెరీర్ గత కొన్ని సంవత్సరాలుగా చాలా అప్‌డౌన్స్ చూస్తున్నాడు. అక్కినేని వారసుడిగా భారీ అంచనాలతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చినా, వరుస పరాజయాలు అతని మార్కెట్‌ను బాగా దెబ్బతీశాయి. ముఖ్యంగా ఏజెంట్ భారీ అంచనాల మధ్య విడుదలై, ఊహించని స్థాయిలో డిజాస్టర్ అవ్వడం అతనికి బిగ్ షాక్ లాంటిది. ఆ సినిమా తర్వాత అఖిల్ మళ్లీ పబ్లిక్ అప్పియరెన్స్‌లకు దూరంగా ఉంటూ, కొత్త సినిమాల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడనే టాక్ ఉంది. క్రియేషన్స్ బ్యానర్‌లో ఒక సినిమా, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో మరో సినిమా లైనప్‌లో ఉన్నాయి. అయితే వీటిలో ఏ సినిమా ముందు సెట్స్‌పైకి వెళ్తుందో ఇంకా స్పష్టత రాలేదు. అన్నపూర్ణ స్టూడియోస్‌లోని ప్రాజెక్ట్ వచ్చే ఏడాది జనవరిలో మొదలవ్వొచ్చని సమాచారం. కానీ ఇంకా ప్రీ–ప్రొడక్షన్ పనులు సరిగా స్టార్ట్ కాలేదు. %ఖఎ% క్రియేషన్స్ ప్రాజెక్ట్ కూడా పూర్తిగా లాక్ కాలేదు. ఇదిలా ఉండగా, ఇప్పుడు కొత్తగా అఖిల్‌కు మరో ఆసక్తికరమైన ఆఫర్ వచ్చింది. స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ స్వయంగా నాగార్జున, అఖిల్‌ను కలిసి ఒక కథ వినిపించినట్లు టాలీవుడ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పూరీ ఇటీవల లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో తీవ్రంగా నిరాశపరిచాడు. కానీ ఇప్పుడిప్పుడే తన రైటింగ్ స్టైల్‌లో మార్పులు చేసుకుంటూ మళ్లీ ట్రాక్‌లోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆయన కథ వినిపించడమే కాకుండా, ఇది అఖిల్‌కు సరైన మాస్ మేకోవర్ ఇస్తుందనే కాన్సెప్ట్‌తో ముందుకొచ్చాడట. ఈ మూడు సినిమాలే కాకుండా, మురళీ కిషోర్ అబ్బూరుతో చేయబోయే ప్రాజెక్ట్ గురించి కూడా బజ్ ఉంది. చిత్తూరు బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడికల్ యాక్షన్ లవ్ డ్రామాగా రూపొందే ఈ సినిమాపై కూడా నాగార్జున ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు టాక్. అలాగే ఈ సినిమాను %ఖఎ% క్రియేషన్స్‌తో కలిసి నిర్మించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఫలితంగా అఖిల్ కోసం మూడు కాకుండా నాలుగు ఆఫర్లు లైనప్‌లో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ స్థితిలో అఖిల్ ఏ ప్రాజెక్ట్‌ను ఫస్ట్ లాక్ చేయబోతాడనేది ఇప్పుడిప్పుడే హాట్ టాపిక్‌గా మారింది. పూరీ జగన్నాథ్ ప్రాజెక్ట్ మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేయడం ఖాయం. క్రియేషన్స్ సినిమా ప్రొడక్షన్ పరంగా స్ట్రాంగ్‌గా ఉంటుందనేది మరో ప్లస్. అన్నపూర్ణ బ్యానర్‌లో మూవీ అయితే అఖిల్ కెరీర్ కు మరో బూస్ట్ లాంటిది. ఏది తీసుకున్నా, ఈసారి అఖిల్ ఓ హిట్ కొట్టి స్టాండర్డ్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మొత్తానికి, మూడు కాదు.. నాలుగు సినిమాలు లైనప్‌లో ఉన్నప్పటికీ, అఖిల్ ఏది మొదట సెట్స్‌పైకి తీసుకెళ్తాడనేది చూడాలి.

## 'రామాయణ్' కీలక సన్నివేశాల చిత్రీకరణ



బాలివుడ్ స్టార్ హిరొ రణబర కపూర రాముడిగా, హీరోయిన్ సాయి పల్లవి సీతగా బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ రామాయణ్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్నారు. కాగా ఈ సినిమా తాజాగా ముంబైలో ఓ కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా యష్ రణబీర్ కపూర్‌లపై కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ఇక, తదుపరి షెడ్యూల్ వచ్చే వారం నుంచి ముంబైలోనే ప్రారంభించనున్నారు. ఆ షెడ్యూల్‌లో యష్‌తో పాటు ప్రధాన తారాగణంపై యుద్ధ నేపథ్య సన్నివేశాలు చిత్రీకరించనున్నారు.దర్శకుడు నితేష్ తివారీ రామాయణం రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగాన్ని 2026 దీపావళికి గ్రాండ్‌గా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అలాగే రెండవ భాగం 2027 దీపావళి సందర్భంగా థియేటర్లలో విడుదల అవుతుందని తెలిసింది. ఈ సినిమాలో సన్నీ డియోల్, రకుల్, లారా దత్తా వంటి ప్రముఖ నటీనటులు కూడా నటిస్తున్నారు. ఈ సినిమాపై పాన్ ఇండియా వైడ్‌గా భారీ అంచనాలు ఉన్నాయి. ఎలాగూ పవిత్ర ఇతిహాసం రామాయణం ఆధారంగా రాబోతుంది కాబట్టి, అన్ని వర్గాల్లోనూ ఆసక్తి ఉంది.